16 . 2. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 252 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

### కరీంనగర్ మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశాం

\- బండి సంజయ్



## 'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే..!

- మంచి ఫలితాలు సాధించారు మంత్రులు, నేతలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు
- కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి
- గత రెండేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్న రేవంత్
- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం
- తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న ముఖ్యమంత్రి
- గెలుపు, ఓటములకు బాధ్యత తీసుకుంటాననే అలా చెప్పానని వెల్లడి
- తానెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**

'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇటీవల విలేకరులతో పిచ్చాపాటిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు. దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు. గెలుపు, ఓటమి అన్నింటికీ తానే బాధ్యత తీసుకుంటాననే ఉద్దేశంలో చెప్పానని ఆయన వెల్లడించారు. కానీ దానిని మరోలా అర్థం చేసుకున్నారని తెలిపారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు. ప్రజలు తమకు సేవ చేయడానికి ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. అందుకే రాజకీయ నాయకులు పాలకులుగా భావించుకోవద్దని, సేవకులుగానే ఉండాలని

## బంగ్లా కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం!

- బంగ్లాదేశ్‌లో కొలువుదీరనున్న బీఎన్‌పీ నూతన ప్రభుత్వం
- ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం పంపనున్న బీఎన్‌పీ
- పాక్ ప్రధానితో పాటు ఇతర సార్క్ దేశాల నేతలకూ పిలుపు
- భారత్‌తో నిర్మాణాత్మక సంబంధాలకు సిద్ధమని ప్రకటన
- ఈనెల 17న కొత్త ఎంపీలు, కేబినెట్ ప్రమాణస్వీకారం

**న్యూఢిల్లీ వెలుతురు ఫిబ్రవరి 15:**

బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. తారిఖ్ రెహమాన్ నేతృత్వంలో కొలువుదీరనున్న ఈ ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని బీఎన్‌పీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఆదివారం సంకేతాలు ఇచ్చాయి. భారత్‌తో నిర్మాణాత్మక సంబంధాలను కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బీఎన్‌పీ స్పష్టం చేసింది. "పరస్పర గౌరవం, ఒకరి ఆందోళనలను మరొకరు అర్థం చేసుకుంటూ, ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటాం" అని బీఎన్‌పీ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రధాని మోదీతో పాటు పాకిస్థాన్



## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు

**ఖమ్మం వెలుతురు ఫిబ్రవరి 15:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మంత్రి పొంగులేటి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో 1వ డివిజన్ కార్పొరేటర్ సీరపు సుగుణ, 13వ డివిజన్ కార్పొరేటర్ తలుగు



శాంతా, 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, 42వ డివిజన్ కార్పొరేటర్ దున్నపోతుల మణి, 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నిజామాబాద్ మాదిరి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోనూ బీజేపీ కి మెజారిటీ లేదు

### -మంత్రి పొన్నం ప్రభాకర్

**వేములవాడ వెలుతురు ఫిబ్రవరి 15:**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 60 సీట్లు ఉన్నాయి.. 28 సీట్లతో బీజేపీ ఉంది.. అక్కడ పార్లిమెంట్ సభ్యుడు మెజారిటీ లేదని ప్రతిపక్షం లో కూర్చుంటామని అన్నారు.. కాంగ్రెస్ మిగతా పార్టీలు అన్ని గెలిచాయి..అక్కడ ఏమవుతుందని భవిషత్ నిర్ణయిస్తుంది.. కరీంనగర్ లో మేమే గెలిచామని ప్రకటించిన బండి సంజయ్ కి 66+ఎంపీ+ లోకల్ ఎమ్మెల్యే + మానుకొండూరు



## బంగ్లాదేశ్ ఎన్నికల్లో ఒక సీటు గెలిచిన బీజేపీ

**బంగ్లాదేశ్ వెలుతురు ఫిబ్రవరి 15:**

బంగ్లాదేశ్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం ఏంటని అనుకుంటున్నారా? నిజమే. బంగ్లాదేశ్లో బీజేపీ ఒక సీటు గెలిచింది. అయితే అది కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కాదు. అక్కడ గెలిచిన పార్టీ పేరు బంగ్లాదేశ్ జాతీయ పార్టీ (బీజేపీ). బంగ్లాలోని భోలా-1 నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేసిన అందలీవ రెహ్మాన్ విజయం సాధించారు. తన సమీప జమాత్ ఎ ఇస్లామీ అభ్యర్థి నజ్రుల్ ఇస్లామ్ మీద గెలుపొందారు. బీజేపీ అక్కడ అధికారంలోకి వచ్చిన బీఎన్పీ కూటమిలో భాగస్వామి కావడం గమనార్హం.

## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

- కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తున్నారంటూ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- 34 మున్సిపాలిటీల్లో అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందంటూ విమర్శలు
- కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తూ, ప్రలోభాలకు గురిచేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్



## జైల్లో క్షీణిస్తున్న ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం...

### - మాజీ క్రికెటర్ల ఆందోళన

- కంటి చూపు కోల్పోతున్న ఇమ్రాన్
- తక్షణం వైద్యం అందించాలని మాజీ క్రికెటర్ల డిమాండ్
- రాజకీయాలు పక్కనపెట్టి మానవత్వంతో స్పందించాలని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ వెలుతురు ఫిబ్రవరి 15:**

పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ దిగ్గజం ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం విషయంలో పాక్ మాజీ క్రికెటర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జైలులో అనారోగ్యంతో బాధపడుతున్న తమ 'కెప్టెన్'కు తక్షణమే అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయాలను





## మదురో అరెస్టు కోసం ఆంత్రోపిక్కు వాడిన యూఎస్

**వెనుజులా వెలుతురు ఫిబ్రవరి 15:**

వెనుజులా మాజీ అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్యను పట్టుకోవడానికి యూఎస్ సైన్యం ఆంత్రోపిక్కు చెందిన క్లౌడ్ ఏఐని వాడినట్లు తెలిసింది. క్లౌడ్ ఏఐను హింసకు సంబంధించిన అంశాల్లో వినియోగించకూడదని పాలసీ ఉన్నా.. యూఎస్ ఆర్మీ మాత్రం క్లాసిఫైడ్ ఆపరేషన్ కోసం ఉపయోగించినట్లు వాల్డీట్ జర్నల్ కథనం ప్రచురించింది. ప్రాణాంతకమైన ఆపరేషన్లలో ఏఐ వినియోగంపై నియంత్రణ ఉండాలని ఆంత్రోపిక్ సీఈవో డారియో అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో జనసేన గెలుపు... పార్టీ ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్న పవన్ కల్యాణ్

- పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై తొలి అడుగు పడిందన్న పవన్ కల్యాణ్
- తొలి నాళ్లను గుర్తు చేసుకుంటే భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న ఉండేదని వ్యాఖ్య
- చిన్న విత్తు నుంచే నేల పొరను చీల్చుకుంటే మొలక వేస్తుందన్న జనసేనాని



**అమరావతి వెలుతురు ఫిబ్రవరి 15:**

జనసేన పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై తొలి అడుగు పడిందని ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ రెండు వార్డులను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ 14 వార్డులో ఆరూరి విజయలక్ష్మి, మంచిర్యాల కార్పొరేషన్‌లో అగ్గు సాగర్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ ఈ ఫలితాలపై స్పందించారు. ప్రారంభంలో పార్టీ ఏ విధంగా ఉందో ఆయన గుర్తు చేసుకున్నారు. పార్టీ తొలినాళ్లను గుర్తు చేసుకుంటే దారంతా గతుకులు,

## లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు నా పని నేను చేస్తున్నా



- పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తున్నామన్న సీఎం చంద్రబాబు
- లోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరికలు
- ఎమ్మెల్యేల పనితీరుపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడి

**అమరావతి వెలుతురు ఫిబ్రవరి 15:**

లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు.. నా పని నేను చేస్తున్నానంటూ టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో నిన్న నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తున్నామని, వారి పనిపై సర్వేలు నిర్వహించి వ్యక్తిగత నివేదికలను సీల్డ్ కవర్లలో అందజేస్తున్నామని వెల్లడించారు. ఈ నివేదికలు వారికి అద్దం పట్టినట్టుగా ఉంటాయని, లోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తొమ్మిది ముఖ్య అంశాలపై అంచనా వేసి నివేదికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 1995 -96 మాదిరిగానే నిక్కచ్చిగా వ్యవహరిస్తానని పేర్కొన్న చంద్రబాబు .. సీల్డ్ కవర్లలో ఇచ్చే నివేదికల ద్వారా ఎమ్మెల్యేల బలాలు, బలహీనతలను స్పష్టంగా తెలియజేస్తున్నామని, మార్పు రాకపోతే నష్టం వాళ్లకేనని హెచ్చరించారు. ఇకపై ఎమ్మెల్యేల పనితీరుపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా లోకేశ్ తన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారని కితాబు ఇచ్చారు. ముఖ్యంగా మంగళగిరి చేనేత చీరలకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పించే ప్రయత్నాలను అభినందిస్తూ, ఇవి చేనేత రంగానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు.

## కరీంనగర్ మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశాం

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజిక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు.

## బంగ్లా కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం!

ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇతర సార్క్ దేశాధినేతలను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించనున్నట్లు సీనియర్ నేతలు తెలిపారు. 2014లో ప్రధాని మోదీ ప్రమాణస్వీకారం తర్వాత మళ్లీ ఈ స్థాయిలో సార్క్ నేతలు ఒకచోట చేరడం ఇదే అవుతుంది. ఈనెల 17న కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయనుండగా, అదే రోజున కొత్త కేబినెట్ కూడా కొలువుదీరే అవకాశం ఉంది. దేశ ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యమని, దానిని దృష్టిలో ఉంచుకొనే విదేశాంగ విధానం ఉంటుందని బీఎన్‌పీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ ఇప్పటికే స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ చొరవతో ప్రారంభమైన సార్క్‌ను పునరుద్ధరించాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బలహీనమైన ఆర్థిక వ్యవస్థ, క్షీణించిన శాంతిభద్రతల మధ్య తాము ప్రయాణం మొదలుపెట్టబోతున్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 12న జరిగిన జాతీయ ఎన్నికల్లో బీఎన్‌పీ కూటమి 212 స్థానాల్లో గెలుపొంది భారీ మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే. సుదీర్ఘకాలం తర్వాత బీఎన్‌పీ అధికారంలోకి వస్తుండటంతో ఈ పరిణామాలపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## నిజామాబాద్ మాదిరి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోనూ బీజేపీ కి మెజారిటీ లేదు

ఎమ్మెల్యే అంటే మొత్తం 69 సభ్యులకు బీజేపీ కి 30 ఉన్నాయి మేయర్ అవుతామని ప్రకటించుకుంది బండి సంజయ్ రాజకీయ పార్టీ నాయకుడిగా పార్లమెంట్ సభ్యుడిగా ఎలా ప్రకటించుకున్నారో .. వాళ్ళ లాగే మిగతా పార్టీలకు వ్యూహాలు ఉంటాయి.. రాజకీయాల్లో ఎన్నికల సందర్భంగా బీజేపీ వారి పొత్తుల పార్టీలను ఎలా కులగొట్టింది అవినీతిపరులను వాళ్ల పార్టీలో ఎలా చేర్పించుకొని పునీతులయ్యారు ఇది సందర్భం కాదు.. రాజకీయ పార్టీ గా గతంలో మేము 13 సీట్లు గెలిచినప్పుడు కూడా కరీంనగర్ లో మేయర్ అయ్యాం.. ఇప్పుడు కూడా అన్ని రాజకీయ పార్టీల నాయకులు రాష్ట్ర ప్రభుత్వం సలహా సూచనల మేరకు వ్యవహరిస్తాం.. ముఖ్యమంత్రి మంత్రుల జోక్యం లేదు.. స్థానికంగా గెలిచిన ప్రజా ప్రతినిధులు వారి ఆలోచనకనుగుణంగా వ్యవహరిస్తాం.. నిజామాబాద్ లో మెజారిటీ లేదు.. ఇక్కడ 69 కి 30 వచ్చాయి.. నిజామాబాద్ లో లాగా ఇక్కడ కూడా ప్రతిపక్షంలో కూర్చుంటామని చెప్పాల్సి ఉండే.. డెమోక్రటిక్ గానే గెలిచిన కార్పొరేటర్లు మేయర్ ను ఎన్నుకుంటారు.. కానీ ముఖ్యమంత్రి ,మంత్రులు ,ప్రజా ప్రతినిధులను తిరగనీయం అనేది సరైనది కాదు .ఇది డెమోక్రసీ ప్రజాస్వామ్యం లో మేము ఎవరికి వ్యతిరేకం కాదు.. బీజేపీ లో గెలిచిన 30 మందికి శుభాకాంక్షలు.. మిగిలిన 36 మందికి శుభాకాంక్షలు అందరూ కలిసి మేయర్ ను ఎన్నుకోండి కరీంనగర్ లాంటి మూడు లక్షల మంది ఓటర్లున్న పట్టణాన్ని తెలంగాణ లోనే అత్యధిక డివిజన్లున్న కార్పొరేషన్ ఉత్తర తెలంగాణ లో కరీంనగర్ ను అభివృద్ధి చేయాలని మా ఆలోచన.. దానికి అనుగుణంగా మంచి పాలకవర్గం ఉంటే బాగుంటుందని ఆలోచన.. మీకు మెజారిటీ ఉంటే మేము అడ్డుపడడం లేదు... మేము ఎవరికీ వ్యతిరేకం కాదు ఎవరిని పదవి నుంచి దింపే ప్రయత్నం చేయడం లేదు.. మా పార్టీకి సంబంధించి సమన్వయం చేసుకున్నప్పుడు వారికి అనుగుణంగా వ్యవహరిస్తాం.. రాజకీయంగా లబ్ధి పొందాలని మాకు ఆలోచన లేదు.. కొత్త పాలక వర్గానికి అభివృద్ధి చేయడానికి జిల్లా మంత్రిగా మేము సహకరిస్తున్నాం.. రాజకీయ పార్టీగా మేము మేయర్ కావాలని ఆకాంక్షిస్తున్న.. నిజామాబాద్ కాగానే కరీంనగర్ లో కుడా మెజారిటీ లేదు.. మీరు ఇండిపెండెడ్ లను కలుపుకోవడం అనైతికం కాదా..? మెజారిటీ లేక ముందే జెండా ఎగురవేసమని మీరే కదా చెప్పింది. ఆయా రాజకీయ పార్టీలకు పొత్తులు ఉంటాయి.. 16 వ తేది ఏమవుతుందో చూద్దాం.. ఎన్నిక కాగానే చాలా చోట్ల క్యాంప్ జరిగింది.. ఇప్పుడు కొత్తగా క్యాంప్ లు ఎర్పాటు చేయలేదు..

## జైల్లో క్షీణిస్తున్న ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం...

పక్కనపెట్టి, ఒక జాతీయ హీరోగా ఇమ్రాన్‌కు దక్కాల్సిన గౌరవం, వైద్యం అందించాలని వసీం అక్రమ్, వకార్ యూనిస్, షోయబ్ అక్తర్ వంటి మాజీ స్టార్లు సోషల్ మీడియా వేదికగా గళమెత్తారు. అసలేం జరిగిందంటే, అడియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్న 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ తన కుడి కంటిలో 85 శాతం చూపును కోల్పోయినట్లు తాజా నివేదికలు వెల్లడించాయి. రక్తం గడ్డకట్టడం వల్ల 'సెంట్రల్ రెటినల్ వీన్ ఆక్లూజన్' అనే తీవ్రమైన సమస్య తలెత్తినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆయనకు కేవలం 15 శాతం దృష్టి మాత్రమే మిగిలి ఉందని తెలియడంతో ఆయన అభిమానులు, క్రీడాలోకం దిగ్భ్రాంతికి గురైంది. 2023 సెప్టెంబర్ నుంచి ఇమ్రాన్ ఖాన్ జైలులో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు. గత ఏడాది అక్టోబర్ నుంచే కంటి సమస్యలతో బాధపడుతున్నా, జైలు అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆయన కుటుంబ సభ్యులు, న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పాకిస్థాన్ సుప్రీం కోర్టు దృష్టికి వెళ్లడంతో, కోర్టు ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వార్త తెలియగానే పాక్ క్రికెటర్లు స్పందించారు. "రాజకీయాలను పక్కన పెట్టి చూస్తే.. ఆయన మా జాతీయ హీరో. 1992 ప్రపంచ కప్ గెలిపించారు. క్యాన్సర్ హాస్పిటల్ కట్టించారు. అలాంటి వ్యక్తికి సరైన చికిత్స అందించాలి" అని వకార్ యూనిస్ భావోద్వేగంగా కోరారు. షాహిద్ అఫ్రిది, రమీజ్ రాజా వంటి అనేక మంది మాజీ ఆటగాళ్లు కూడా మానవతా దృక్పథంతో స్పందించి, మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ను మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్‌తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు. గతంలో తమ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వేలాది మంది గిరిజన యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల భూ హక్కులను కాపాడామని తెలిపారు.

## తెలంగాణలో జనసేన గెలుపు...

## పార్టీ ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్న పవన్ కల్యాణ్

భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న ఉండేదని అన్నారు. చిన్నపాటి ఆసరా కూడా లేదని, అయినప్పటికీ ఏదో కొద్దిగా ఆశ ఉండేదని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను విశ్వసించిన వీరమహిళలు ఝాన్సీలక్ష్మీబాయి స్ఫూర్తిని నింపుకుని ఉద్యమ స్ఫూర్తితో జనసైనికులు ఎలాంటి ఒడిదుడుకులనైనా తట్టుకునేందుకు సన్నద్ధమయ్యారని అన్నారు. తెలంగాణలో 332 చోట్ల పోటీ చేశామని, ఒక కౌన్సిలర్, ఒక కార్పొరేటర్ స్థానం తమకు దక్కాయని అన్నారు. మహా వృక్షమైనా చిన్న విత్తు నుంచే నేల పొరను చీల్చుకుంటూ మొలక వేస్తుందని అన్నారు. విశ్వవిజేత కూడా తల్లి కడుపులో అణువంతే ఉంటాడని అన్నారు. కోటి రతనాల తెలంగాణలో జనసేన విజయ ప్రయాణం లేలేత అడుగులతో మొదలైందని, ఇప్పుడు తాము సాధించిన విజయాలు భవిష్యత్తు ప్రస్థానానికి బలమైన స్ఫూర్తిని ఇస్తాయని అన్నారు. పార్టీ ఉద్భవించిన నేలపై తమకు దక్కిన తొలి విజయం ఇది అని పవన్ కల్యాణ్ అన్నారు. పోరాట పటిమ, సంస్కృతి సంప్రదాయాల శక్తిని, సాహితీ సౌరభాన్ని అణువణువునా నింపుకున్న తెలంగాణ నేల తల్లికి హృదయ పూర్వక పాదాభివందనాలు అంటూ ప్రకటనలో పేర్కొన్నారు.

## 'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే..!

అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపై విపక్షాలు ప్రజలను నిందిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి తండాలో పాఠశాల భవనాలు ఉండాలని అన్నారు. తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంట్ విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని అన్నారు. తాము సంక్షేమంతో పాటు విద్యార్థులకు మంచి విద్య కూడా ఇవ్వాలనుకుంటున్నామని అన్నారు. చదువుకుంటేనే మంచి ఉద్యోగాలు, కీలక పదవులు వస్తాయని అన్నారు.

### - మంచి ఫలితాలు సాధించారు మంత్రులు, నేతలకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో మంత్రులు, సీనియర్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. హైదరాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై నిన్న కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండేళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ఆ నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు దేశానికి ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

# మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే

## జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 15**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబీసీ రక్తనిధి కేంద్రంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తన జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేలకు పైగా యూనిట్లను సేకరించి భారతదేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా గుర్తింపు పొందడం జరిగిందని అన్నారు.మానవ జీవితానికి సార్థకత సేవా మార్గమే అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు, మనం నిస్వార్థంగా చేసే సేవయే మనకు ఆ భగవత్ అనుగ్రహాన్ని మరింతగా దగ్గరకు చేస్తుందని యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,జమీల్ హైమద్, డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# నిత్యదాతకు సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 15 :**
నారాయణఖేడ్ పట్టణ ప్రముఖ వస్త్రా వ్యాపార దిగ్గజం నారాయణ మెగా షాపింగ్ మాల్ ఓనర్ చిప్ప అనంతం బ్రదర్ చిప్ప విట్టల్ సరిత వివాహ మహోత్సవ రోజున పురస్కరించుకొని ఆదివారం భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు, పద్మశాలి సంఘం సభ్యులు చిప్ప విట్టల్ సరితలను పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించి చంద్రమౌళీశ్వరుడి ఆశీస్సులతో ఎల్లవేళల ఆనందంగా, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుతూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామారెడ్డి జిల్లా అంతటా ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు

- మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు
- మద్దికుంట బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 15**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా లోని అన్ని శివాలయాల్లో శివ నామ స్మరణం తో భక్తులు పలు ఆలయాల్లో పోటెత్తారు.రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దికుంట గ్రామంలోని బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బుగ్గ రామేశ్వర లింగ ఆలయంలో నిర్వహిస్తున్న రథోత్సవాన్ని జిల్లా ఎస్ పి సంప్రదాయబద్ధంగా గుమ్మడికాయ కొట్టి ప్రారంభించారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రతి భక్తుడు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవడం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతాయిపేట భీమేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలని ఆదేశించారు. దోమకొండ లోని గది కోట, శివరామ్ మందిరం ఆలయాల్లో భక్తులు బారులు తీరి దర్శించుకున్నారు.విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని ఆలయాల్లో భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంది. భక్తులు పోలీస్ శాఖకు సహకరించి, పరస్పర సామరస్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# జహీరాబాద్ 4వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మంజుల నరసింహా రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ 4వ వార్డు ఎన్నికల సందర్భంగా తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఓటరుకు బీజేపీ అభ్యర్థి బసంతపూర్ మంజుల నరసింహా రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో తనకు విశ్వాసం చూపిన ప్రతి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. 4వ వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ వంటి అంశాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత తనపై ఉందని భావిస్తూ, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## భక్త మార్కండేయ ఆలయంలో శివరాత్రి అభిషేకాలు





**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 15 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర స్వామికి మహా శివరాత్రి పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగాయి.భక్తులు ఉదయం నుండే ఆలయంకు చేరుకొని ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కృష్ణశాస్త్రి మాట్లాడుతూ శివరాత్రి పండగ భోళా శంకరుకి ఎంతో ప్రీతిపాత్రమైందని,ఈరోజు భక్తులు ఉపవాసదీక్షను కొనసాగించి శివనామస్మరణతో జాగరణ చేసిన వారికి సర్వ శుభాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ మూడో వార్డు కౌన్సిలర్ స్వప్న అభిషేక్ షెట్కార్, ఆలయ కమిటీ బాధ్యులు, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన అప్పం శ్రవణ్ కుమార్

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ ప్రజలకు, ముఖ్యంగా తనను గెలిపించి ఆశీర్వదించిన 36వ వార్డు ప్రజలకు బీజేపీ కౌన్సిలర్ అప్పం శ్రవణ్ కుమార్ మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అండగా నిలిచిన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహా శివరాత్రి పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్ నెక్స్ట్ జెనరేషన్ నేషనల్ లీడర్‌గా రేవంత్ రెడ్డి !

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
ఏడాది కాలంగా జాతీయ స్థాయిలో ఎన్నికల పరంగా కాంగ్రెస్ పార్టీకి పెద్దగా కలిసి రావడం లేదు. హిందీ గడ్డలో గట్టి సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో, తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీకి కొండంత అండగా నిలిచాయి. దాదాపు 1,500 కంటే ఎక్కువ వార్డుల్లో విజయం సాధించి, పట్టణ ఓటర్ల మద్దతును కూడా కూడగట్టడం రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు నిదర్శనం.ఇదే విషయాన్ని ప్రముఖ జర్నలిస్టు రాజ్ దీప్ సర్దేశాయ్ చెప్పారు. ఇది కేవలం ఒక విజయం మాత్రమే కాదు, సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్ కు దక్షిణాది నుంచి లభించిన అతిపెద్ద ఊరటగా ఆయన తేల్చారు.

### రాహుల్-ప్రియాంకల నమ్మకమైన సేనాని

ఎన్నికల ఫలితాల అనంతరం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రియాంక గాంధీని కలిసి విజయ వివరాలను అందించారు. పార్టీ అధిష్ఠానం వద్ద రేవంత్ రెడ్డికి పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది సూచిస్తోంది. ముఖ్యంగా యువతను, పట్టణ ఓటర్లను ఆకర్షించడంలో రేవంత్ అనుసరిస్తున్న వ్యూహాలు జాతీయ నాయకత్వాన్ని ఆకట్టుకుంటున్నాయి. కాంగ్రెస్ జనరేషన్ నెక్స్ట్ లీడర్లలో రేవంత్ రెడ్డి ఇప్పుడు అత్యంత వేగంగా ఎదుగుతున్న నాయకుడిగా ముద్ర వేసుకున్నారు.

### పాలనతో పట్టు బిగించిన రేవంత్ వేవ్

గతంలో కాంగ్రెస్ అంటే కేవలం గ్రామీణ పార్టీ అనే ముద్ర ఉండేది. కానీ, తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో పట్టణ ప్రాంతాల్లోనూ రేవంత్ వేవ్ కనిపిస్తోంది. రెండేళ్ల పాలనపై ఇది ఒక మినీ ప్రజా తీర్పు గా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్ దీప్ సర్దేశాయ్ అన్నట్లుగా, జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన, దూకుడున్న నాయకత్వాన్ని కాంగ్రెస్ వెతుకుతున్న తరుణంలో రేవంత్ రెడ్డి ఆ లోటును భర్తీ చేస్తున్నట్లు కనిపిస్తోంది.

### జాతీయ రాజకీయాల్లో రేవంత్ ముద్ర

కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా, పొరుగు రాష్ట్రాల ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని స్టార్ క్యాంపెయినర్‌గా వినియోగించుకోవడం చూస్తుంటే.. కాంగ్రెస్ ఆయనను ఒక



జాతీయ ఆస్తిగా భావిస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వరుస విజయాలను అందిస్తున్న ఏకైక నాయకుడిగా రేవంత్ రెడ్డి పేరు ఇప్పుడు ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఏఐసీసీలో కీలక నిర్ణయాలు తీసుకోవడంలోనూ, దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడంలోనూ రేవంత్ పాత్ర అత్యంత కీలకం కానుందని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

## బెల్లంపల్లిలో ఆసక్తికర పరిణామాలు బీఆర్ఎస్లోకి ముగ్గురు కౌన్సిలర్లు



**బెల్లంపల్లి వెలుతురు ఫిబ్రవరి 15:**
మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన చోట్ల రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. బెల్లంపల్లి మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడగా.. తాజాగా ముగ్గురు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మున్సిపాలిటీలో మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. కాంగ్రెస్‌కు చెందిన 26వ వార్డు కౌన్సిలర్ ఇప్పకుమార్‌స్వామి, 30వ వార్డు కౌన్సిలర్ సుఖేషిణి భరద్వాజ్ (కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి), 34వ వార్డు భాజపా కౌన్సిలర్ కొక్కుల రాంమూర్తి.. మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఛైర్మన్ పీఠంపై గురిపెట్టిన గులాబీ పార్టీ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు.

## తెలంగాణ జనసేన ఆ పోరాటమే స్ఫూర్తి !

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో జనసేన పార్టీ ఒక కార్పొరేటర్ , ఒక కౌన్సిలర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కేవలం రెండు సీట్లే కదా అని కొందరు సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నప్పటికీ, అసలు పోటీలోకే రాకుండా మిన్నకుండిపోవడం కంటే, ధైర్యంగా బరిలోకి దిగి ప్రజా తీర్పును కోరడమే అసలైన విజయం అని గుర్తించలేకపోతున్నారు. తెలంగాణ గడ్డపై పార్టీ ఉనికిని చాటుతూ పడిన ఈ తొలి అడుగు, భవిష్యత్తులో జనసేన విస్తరణకు ఒక గట్టి పునాదిగా మారుతుందని పార్టీ శ్రేణులు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో గెలుపు అవకాశాలు పుష్కలంగా ఉన్నప్పుడే పోటీ చేయాలనేది ఒక అపోహ మాత్రమే. ఓటమిని అవమానంగా భావించి వెనకడుగు వేయడం అమాయకత్వమే అవుతుంది. ఎన్నికల బరిలో నిలబడి, తమ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కూడా ఒక గొప్ప సాహసమే. క్షేత్రస్థాయిలో పార్టీకి లభించిన ప్రతి ఓటును ఒక ఆశీర్వాదంగా భావిస్తూ, జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో ఓటర్లు ఇచ్చిన ఈ మద్దతును ఆ పార్టీ నేతలు అత్యంత గౌరవప్రదంగా స్వీకరిస్తున్నారు. సంఖ్యాపరంగా ఇది చిన్నదిగా కనిపించినా, రాజకీయ ప్రస్థానంలో ఇది ఒక బలమైన సంకేతం. ఎన్నికల ఫలితాల కంటే కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం కావడం, ప్రజా మద్దతును కూడగట్టడం అన్నది అత్యంత కీలకం. ట్రోలర్లు ఎన్ని మాటలన్నా, తెలంగాణ మున్సిపల్ రాజకీయాల్లో జనసేన తన ఖాతాను ప్రారంభించడం ద్వారా తాను ఒక శక్తిగా ఎదిగేందుకు సిద్ధంగా ఉన్నానని నిరూపించుకుంది. ఈ గెలుపు ఇచ్చిన ఉత్సాహంతో రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత పటిష్టంగా పోరాడుతూ, ప్రజలకు చేరువయ్యేందుకు జనసేన వ్యూహరచన చేస్తోంది. రాజకీయాల్లో ఓటమి గెలుపులు సహజమని, నిలకడగా పోరాడేవారికే విజయం వరిస్తుందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

## బీజేపీ-బీఆర్ఎస్ పొత్తు మాత్రమే ఆప్షన్!?

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
ఎన్నికల ఫలితాలు చూస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అనివార్యమని కనిపిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విశ్లేషించారు. ఆమెకే కాదు తెలంగాణ రాజకీయ పరిణామాలను గమనిస్తున్న వారికి వచ్చే ఎన్నికల నాటికి ఒకటే సీన్ ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే బీజేపీ, బీఆర్ఎస్ పొత్తులు.

### ఉత్తర తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

ఒకప్పుడు బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న ఉత్తర తెలంగాణలో ఇప్పుడు సీన్ వేగంగా మారుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్, నిజామాబాద్ వంటి కీలక ప్రాంతాల్లో బీజేపీ తన బలాన్ని నిరూపించుకోగా, బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోయింది. కేడర్ చెల్లాచెదురవ్వడం, ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్ లేదా బీజేపీ వైపు చూడటంతో బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతోంది. ఈ ఖాళీని బీజేపీ భర్తీ చేస్తూ ఉండటంతో, కాంగ్రెస్‌ను ఒంటరిగా ఎదుర్కోవడం బీఆర్ఎస్‌కు కష్టతరంగా మారుతోంది. బీజేపీతో కలిస్తేనే గట్టి పోటీ ఇవ్వగలరు అనే రాజకీయం వచ్చింది.

### దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ హవా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దక్షిణ తెలంగాణలో తిరుగులేని శక్తిగా అవతరించింది. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత బిగించింది. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల ప్రభావం, పట్టణాల్లో అభివృద్ధి నినాదంతో కాంగ్రెస్ దూసుకుపోతోంది. ప్రతిపక్ష ఓట్లు చీలిపోతే అది కాంగ్రెస్‌కు మరింత మేలు చేస్తుందని బీజేపీ–బీఆర్ఎస్ భావించి ఎన్నికలకు ముందు అయినా పొత్తులు, కలసి పోటీ చేయడానికి రెడీ అయ్యే అవకాశం ఉంది.

### చివరికి బీఆర్ఎస్ ఎదుట ఉండే ఆప్షన్ అదొక్కటేనా?

బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం గ్రేటర్ హైదరాబాద్ , ఉమ్మడి మెదక్ జిల్లాలోనే గట్టి ప్రభావం చూపిస్తోంది. పార్టీ స్థాపించినప్పటి నుండి ఎన్నడూ లేని విధంగా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులు, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలు వంటి అంశాలు పార్టీ నేతలను ఆత్మరక్షణలో పడేశాయి. ఇలాంటి సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో చేతులు కలపడం వల్ల రాజకీయంగానే కాకుండా, వ్యక్తిగతంగా కూడా కొంత ఊరట లభిస్తుందని గులాబీ బాస్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ రాజకీయ వ్యూహాలు ఎప్పుడూ అంచనాలకు అందవు. గతంలో బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన, ఇప్పుడు మారుతున్న రాజకీయ ముఖచిత్రాన్ని బట్టి తన పంథాను మార్చుకునే అవకాశం ఉంది. ఒకవేళ బీజేపీ–బీఆర్ఎస్ పొత్తు కుదిరితే, అది రాష్ట్రంలో త్రిముఖ పోటీని ద్విముఖ పోటీగా మారుస్తుంది. తద్వారా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూసి, కాంగ్రెస్‌కు చెక్ పెట్టే అవకాశం ఉంటుంది.

## కార్పొరేట్ రంగంలోకి మాజీ జేడీ లక్ష్మీనారాయణ.. మేఘా సంస్థలో కీలక పదవి



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
సీబీఐ మాజీ జేడీ, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆయన ప్రముఖ మౌలిక సదుపాయాల సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మేఘా)కు చెందిన అనుబంధ సంస్థ ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకాన్ని సంస్థ లింక్డ్ఇన్ ద్వారా అధికారికంగా ప్రకటించింది. 1990 మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి అయిన లక్ష్మీనారాయణ, సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసిన సమయంలో జగన్ అక్రమాస్తుల కేసుతో పాటు పలు కీలక కేసుల దర్యాప్తులో కీలకంగా వ్యవహరించి తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితుల య్యారు. ముంబైలో అడిషనల్ డీజీగా పదవీ విరమణ చేసిన అనంతరం ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తర్వాత 'జై భారత్ నేషనల్ పార్టీ' పేరుతో సొంత పార్టీని కూడా స్థాపించారు. కొంతకాలం పాటు వ్యవసాయం కూడా చేశారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈవీ ట్రాన్స్, దేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ బస్ ఆపరేటర్లలో ఒకటి. తెలంగాణ ఆర్టీసీతో పాటు ముంబై, పుణే వంటి నగరాల్లో దాదాపు 900కు పైగా ఎలక్ట్రిక్ బస్సులను ఈ సంస్థ నడుపుతోంది. లక్ష్మీనారాయణకు ఐపీఎస్‌కు ముందే ఇంజినీరింగ్ నేపథ్యం ఉంది. ఎన్ఐటీ వరంగల్, ఐఐటీ మద్రాస్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. ఆయనకున్న ఇంజినీరింగ్ పరిజ్ఞానం, పరిపాలన అనుభవం తమ సంస్థ అభివృద్ధికి దోహదపడతాయని ఈవీ ట్రాన్స్ యాజమాన్యం విశ్వాసం వ్యక్తం చేసింది. సుదీర్ఘ ప్రభుత్వ సేవ, రాజకీయ ప్రయోగాల తర్వాత ఆయన కార్పొరేట్ రంగంలోకి అడుగుపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.



## ఇరాన్లో అధికార మార్పిడే కరెక్ట్: ట్రంప్

**అమెరికా వెలుతురు ఫిబ్రవరి 15:**
ఇరాన్లో పాలన మారడమే ప్రపంచానికి మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్పై సైనిక చర్యకు సన్నద్ధమవుతూ ఇప్పటికే ఖుూ అబ్రహం లింకన్ యుద్ధనౌకను అమెరికా పంపింది. ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ ఖుూ జెరాల్డ్ ఆర్.ఫోర్డ్ను కూడా అక్కడికి పంపుతోంది. 'చర్చలు విఫలమైతే యుద్ధం తప్పదు' అనే సంకేతాలిస్తూ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం మిడిల్ ఈస్ట్ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది.



# సంపాదకీయం..

# అమెరికా ఒత్తిడికి భారత్ తలొగ్గిందా



భారత్ అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో భారత్‌పై అమెరికా టారిఫ్‌లు 18 శాతానికి తగ్గాయి. ఇక అదే సమయంలో అమెరికా భారత్‌పై మరో ఒత్తిడి పెంచింది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు తగ్గించాలని ఆదేశించింది. భారత్‌తో సంబంధం లేకుండానే డొనాల్డ్ ట్రంప్.. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లు తగ్గిస్తోందని ప్రకటించారు. అయితే దీనిపై భారత్ ఎలాంటి ప్రకటన చేయలేదు. మంత్రి పీయూష్ గోయల్ మాత్రం రష్యా ఆయిల్ కొనుగోలు ట్రేడ్‌లో భాగం కాదని ప్రకటించారు.భారత్?అమెరికా మధ్య ఇటీవల మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దానికి ముందు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% టారిఫ్‌లను 18%కి తగ్గించారు. వాణిజ్య ఒప్పందం తర్వాత ట్రంప్ కీలక ప్రకటన చేశారు. భారత్ రష్యా ఆయిల్ కొనుగోలు తగ్గించి అమెరికా, వెనెజువెలా నుంచి కొంటుందని ప్రకటించారు. దీనిపై భారత్ అధికారికంగా స్పందించకపోయినా, గణాంకాలు మార్పును నిర్ధారిస్తున్నాయి. పుతిన్ దీన్ని భారత నిర్ణయంగా గుర్తించారు.2025 డిసెంబర్‌లో రష్యా నుంచి 2.7 బిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ దిగుమతి చేసుకుంది. నవంబర్‌లోని 3.8 బిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ కొనుగోలు చేసింది. అంటే నెల రోజుల్లో ఆయిల్ దిగుమతి 27% తగ్గించింది. మొత్తం భారత ఆయిల్ దిగుమతిలో రష్యా వాటా 34% నుంచి 24.9%కి పడిపోయింది. 2024 డిసెంబర్‌తో పోల్చితే 15% కొనుగోలు తగ్గింది. 38 నెలలుగా రష్యా నుంచి జరుగుతున్న కొనుగోలులు ఇదే తక్కువ.అమెరికా నుంచి 2025 డిసెంబర్ దిగుమతులు 2024తో పోలిస్తే 31% పెరిగాయి. రష్యా నుంచి 15 శాతం తగ్గితే.. అమెరికా నుంచి దిగుమతి రెట్టింపైంది. వెనెజువెలా కూడా ప్రధానంగా చేరుతోంది. ఇది ట్రంప్ వాగ్దానాలకు సమానంగా ఉంది, కానీ ఆర్థిక లాభాలు ప్రశ్నార్థకం.రష్యా ఆయిల్ రవాణా ఖర్చు అమెరికా ఆయిల్ షిప్పింగ్ చార్జీలతో పోలిస్తే సగం ఉంటుంది. రష్యా నుంచి మనం రూపాయిల్లో కొనుగోలు (పెట్రో?రూపీ ఇన్వెస్ట్‌మెంట్) చేశాం. ఆ రూపాయలను కూడా రష్యా భారత్‌లోనే ఇన్వెస్ట్ చేసింది. అమెరికా నుంచి డాలర్లలోనే లావాదేవీలు జరుపుతున్నాం. ఇక అమెరికా నుంచి రవాణాకు భారత్ బ్యారెల్‌కు 4 నుంచి 5 డాలర్లు అదనంగా చెల్లించాలి. వెనెజువెలా ఆయిల్ కొటే బ్యారెల్‌కు 10 డాలర్లు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. రష్యా ఆయిల్ తక్కువగా వస్తున్నా.. అమెరికా ఒత్తిడి కారణంగానే మోదీ రష్యా ఆయిల్ తగ్గించి అమెరికా ఆయిల్ పెంచినట్లు చర్చ జరుగుతోంది.ఆయిల్ తగ్గుదల అమెరికా ఒత్తిడికి సూచన. తదుపరి రష్యా ఆయుధాలపై ఆంక్షలు, అమెరికా సామగ్రిని కొనుగోలు డిమాండ్ రావచ్చు. ఇది భారత విదేశాంగ వ్యూహాన్ని పరీక్షిస్తుంది.ఇదిలా ఉంటే భారత్‌కు రష్యా ఆయిల్ దిగుమతి తగ్గింది. 2024 డిసెంబర్‌తో పోల్చితే 2025లో 15% తగ్గుదల నమోదైంది. నవంబర్?డిసెంబర్ మధ్య 27% తగ్గుదల.నమోదైంది. ఇక ఇదే సమయంలో అమెరికా దిగుమతులు 31% పెరిగాయి. దీంతో భారత్ అమెరికా ఒత్తిడికి తలొగ్గుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.రష్యా, ఇరాన్ నుంచి బ్యారెల్ ఆయిల్ రవాణాకు షిప్పింగ్ చార్జి ఒక డాలర్ ఖర్చు అయ్యేది. అమెరికా, వెనెజువెలా నుంచి రవాణ చేయడానికి 3 నుంచి 5 డాలర్లవరకు కర్చు చేయాల్సి వస్తుంది. దీంతో భారత్‌పై రవాణా భారం మూడు రెట్లు పెరుగుతుంది. ఇక రష్యా, ఇరాన్ నుంచి భారత్ రూపాయల్లోనే ఆయిల్ కొనుగోలు చేస్తోంది. అమెరికా నుంచి కొనాలంటే డాలర్లలో కొనాలి. రష్యా రూపాయలను భారత్‌లోనే పెట్టుబడి పెట్టేలా రిజర్వు బ్యాంకు అవకాశం కల్పించింది. దీంతో మన దేశంలో పెట్టుబడులు పెరిగాయి.డాలర్‌లో కొనుగోళ్లు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతాయి. రష్యా వ్యవస్థ ఉపాధి అవకాశాలు, ఆర్థిక ప్రవాహాన్ని పెంచుతుంది. అమెరికా మార్పు దీర్ఘకాలిక ఖర్చులు పెంచి, ఆర్థిక సమతుల్యాన్ని భంగపరుస్తుంది.ఆయిల్ మార్పు భవిష్యత్ ఆయుధ కొనుగోళ్లలో అమెరికా ఒత్తిడికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇరాన్ ఆంక్షల్లా రష్యా మార్పు భారత వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని పరిమితం చేస్తుంది. చైనా, యూరప్ కొనుగోళ్లు కొనసాగుతుంటే భారత్ పై మాత్రమే అమెరికా ఒత్తిడి చేయడం గమనార్హం.స్వాతంత్ర్య నిర్ణయాలు ఆర్థిక ఒత్తిడికి గురవకూడదు.రష్యా ఆధారం తగ్గడం ధరల పెరుగుదలకు దారితీస్తుంది. ఆత్మనిర్భర్ ఎనర్జీ, వైవిధ్యమైన మూలాలు అవసరం. అమెరికాకు పూర్తి తలొగ్గడం దీర్ఘకాలిక ప్రమాదం. సమతుల్య వాణిజ్యం, ఆర్థిక స్వాతంత్ర్యం కీలకం.

## కల్లుగీత కార్మికులపై ఎందుకింత వివక్ష

తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఆధారపడి ఐదు లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయి. తరతరాల నుండి వృత్తి చేస్తూ, తమ కుటుంబాలను



యం.వి.రమణ,
రాష్ట్ర అధ్యక్షులు
కల్లుగీత కార్మిక సంఘం.
9490098485

పోషించుకుంటూ ప్రభుత్వాలకు కోట్లాది రూపాయలు పన్నులు చెల్లించారు. ప్రాణాలు కోల్పోతామని తెలిసికూడా బ్రతుకుతెరువు కోసం కల్లుగీత వృత్తిలో కొనసాగుతున్నారు. వీరి అభివృద్ధికి, సంక్షేమం కోసం ప్రభుత్వాల దగ్గర నేటికీ ప్రత్యేక ప్రణాళిక లేదు. 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో అడిగింది 5000 కోట్లు అయితే కేటాయించింది 70 కోట్లు మాత్రమే. వీటిలో 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. మిగతావి మార్చి చివరి నాటికి ఖర్చు చేయకపోతే నిరుపయోగ మవుతాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వానికంటే మేము గీత కార్మికులకు బాగా చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. ఈ కాలంలో 850 మంది చెట్టుమీద నుండి పడి ప్రమాదానికి గురయ్యారు. వీరిలో 140 మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థమవుతుంది. ఇంత ప్రాణ నష్టం ఏ వృత్తిలో లేదు.170 మంది శాశ్వత వికలాంగులయ్యారు. వీరి జీవితమంతా మంచంలోనే గడపాల్సి వస్తుంది. వీరికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రెండు సంవత్సరాలయినప్పటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదు. 2024 జూలై 14 వ తేదీన స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సభలో మాట్లాడుతూ ఈరోజే మంత్రులకు చెప్పి ఆర్థిక సహాయం అందజేస్తామన్నాడు. చెప్పి 20 నెలలు అవుతున్నప్పటికీ అతిగతి లేదు. ఎన్నికల ప్రణాళికలో మాత్రం నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు. ఎక్స్‌గ్రేషియాను 10 లక్షలకు, పెన్షన్ 4 వేలకు పెంచుతామని చెప్పారు. కానీ ఆచరణలో అమలు చేయడం లేదు. కొత్త పెన్షన్లకు దరఖాస్తులే స్వీకరించడం లేదు. ప్రమాద నివారణకు కాటమయ్య రక్షణ కవచం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన ప్రభుత్వం రెండు లక్షల ఇరవై వేల మంది సభ్యత్వం కలిగిన గీత కార్మికులు ఉంటే 20వేల మందికి మాత్రమే ఇచ్చారు. ఈ పథకం నత్తనడక నడుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ చొరవతో ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో నిర్మించిన నీరా కేఫ్ అర్ధాంతరంగా మూసివేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనములో నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల కేంద్రానికి 8 కోట్లకు పైగా వెచ్చించి యంత్రాలను ఏర్పాటు చేశారు. మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభించాల్సి ఉండగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాని గురించి పట్టించుకోనే లేదు. యంత్రాలు తుప్పు పట్టి పోతున్నాయి. కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏజెన్సీ ఏరియాలో ఉన్న సొసైటీలను పునరుద్ధరించాలని, అక్కడ కల్లు గీత వృత్తి చేసే గౌడు లకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని అసెంబ్లీలో డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు దాని గురించి మాట్లాడడం లేదు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వినే నాథుడే కరువయ్యాడు. లిక్కర్ షాపుల వేలంపాటలో గౌడులకు 15 శాతం ఉన్నదానిని 25 శాతం కు పెంచుతామని చెప్పి పాత విధానాన్నే కొనసాగిస్తున్నారు. ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహం పెడతామని భూమి పూజ చేశారు. ఆరు నెలలు దాటినప్పటికీ దాని పనులు సాగుతున్నట్లు లేదు. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని చెప్పారు తప్ప ఆచరణలో అలాంటి ప్రయత్నమేమి చేయడం లేదు. అందుకని రాబోయే బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన పై హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 17న ఇందిరాపార్క్ వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం 105 మంది తో నిరాహారదీక్ష చేయనుంది. వేలాదిమంది గీత కార్మికులు, వివిధ సంఘాల నాయకులు మద్దతు తెలుపనున్నారు. ఇకనైనా లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి సమస్యలు పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నాం.

## "వంశపారంపర్య రాజకీయాల గోడల మధ్య చిక్కుకున్న ప్రజాస్వామ్యం"!?

**ఈ దేశ ప్రజాస్వామ్యం ఈ రోజు నిలబడి ఉన్న స్థితిని చూస్తే, అది ఒక విప్లవాత్మక ప్రజా ఉద్యమం ఫలితంగా పుట్టిన వ్యవస్థలా కాకుండా, రాజకీయ పార్టీలు, నేతలు, మీడియా, మూలధనం కలిసి నిర్మించిన ఒక నియంత్రిత వేదికలా కనిపిస్తుంది. రాజ్యాంగం ప్రజల కోసం నిర్మించిన ఒక శక్తివంతమైన గ్రంథం అయినా, ఆ రాజ్యాంగ ఆత్మను రాజకీయ వ్యవస్థ రోజురోజుకు ఖాళీ చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కేవలం ఓటింగ్ ప్రక్రియగా మాత్రమే పరిమితం చేస్తోంది. ప్రజల సార్వభౌమాధికారాన్ని రక్షించాల్సిన రాజకీయ పార్టీలు, అధికారంలోకి వచ్చాక ప్రజలపై అధికారం చెలాయించే వర్గంగా మారిపోయాయి. ఈ మార్పు భారత ప్రజాస్వామ్యంలో నిన్న మొన్నటి పరిణామం కాదు, స్వాతంత్ర్యానంతర కాలం నుంచే నెమ్మదిగా పెరిగిన రాజకీయ వికృతీకరణ యొక్క సహజ పరిణామం.**



మన్నారం నాగరాజు.
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

భారతదేశంలో రాజకీయ పార్టీలు ప్రజల సమస్యలపై పోరాడిన ఉద్యమాల నుంచి పుట్టినవిగా కనిపిస్తాయి. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించింది, కమ్యూనిస్టు పార్టీలు కార్మికులు, రైతుల హక్కుల కోసం ఉద్యమాలు నడిపాయి, ప్రాంతీయ పార్టీలుగా డీఎంకే, టీఆర్ఎస్, శివసేన, టిడిపి, వైయస్సార్సీపి, వంటి పార్టీలు భాషా, ప్రాంతీయ స్వయంప్రతిపత్తి, అభివృద్ధి పేరుతో ప్రజల మద్దతు పొందాయి. కానీ కాలక్రమేణా ఈ పార్టీలు ప్రజా ఉద్యమాల నుంచి పాలక వర్గాలుగా, రాజకీయ వంశపారంపర్య సంస్థలుగా, అధికార యంత్రాంగాలుగా మారిపోయాయి. పార్టీలు ప్రజలకు ప్రతినిధులు కాకుండా, ప్రజలను తమ రాజకీయ వ్యూహాలకు అనుకూలంగా ఉపయోగించుకునే సాధనాలుగా చూసే దృక్పథం ఏర్పడింది. రాజకీయ వంశపారంపర్యం భారత ప్రజాస్వామ్యంలో అత్యంత విషమమైన వ్యాధిగా మారింది. కాంగ్రెస్ పార్టీ నెహ్రూగాంధీ కుటుంబం చుట్టూ తిరిగినట్లే, అనేక ప్రాంతీయ పార్టీలూ ఒక కుటుంబం చుట్టూ తిరుగుతున్నాయి. డీఎంకేలో కరుణానిధి కుటుంబం, సమాజ్‌వాదీ పార్టీలో యాదవ్ కుటుంబం, బీఎస్పీ అధినేత మాయావతి, కొన్ని కమ్యూనిస్టు పార్టీలు, తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్సిపి, ఆర్జేడీలో లాలూ కుటుంబం, ఎంఐఎం పార్టీ, ఓవైసీ కుటుంబం, బి. ఎస్. పి మాయావతి కుటుంబం, బిఆర్ఎస్‌లో కల్వకుంట్ల కుటుంబం, శివసేనలో ఠాక్రే కుటుంబం, ఎన్సీపీ లో పవార్ కుటుంబంఈ జాబితా అంతులేనిది. ఈ వంశపారంపర్య రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని ఒక రాజకీయ వారసత్వంగా మార్చింది. ప్రజలు ఓటు ద్వారా నాయకులను ఎన్నుకునే హక్కు ఉన్నా, ఆ ఎంపికలు కుటుంబ రాజకీయాల గోడల మధ్య పరిమితం అవుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి మౌలిక విరుద్ధం. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు,ఆ హక్కును హరించడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖాళీ చేయడమే. అవినీతి భారత రాజకీయ వ్యవస్థలో ఒక నిర్మాణాత్మక సమస్యగా మారింది. ఎన్నికల ఖర్చులు అపారంగా పెరిగాయి. రాజకీయ పార్టీలు కార్పొరేట్ విరాళాలపై ఆధారపడటం వల్ల, పాలసీలు ప్రజల కోసం కాకుండా, దాతల కోసం రూపొందుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని ప్లూటోక్రసీగాధనికుల పాలనగా మార్చే ప్రమాదం కలిగిస్తోంది. ప్రభుత్వ టెండర్లు, మౌలిక సదుపాయ ప్రాజెక్టులు, భూసేకరణ, గనులు, రియల్ ఎస్టేట్, ఇవన్నీ రాజకీయకార్పొరేట్ అనుబంధాల ద్వారా నియంత్రితమవుతున్నాయి. రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కంటే రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తాయి. సంక్షేమ పథకాలు ప్రజల అభివృద్ధి కోసం కాకుండా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం రూపొందించబడుతున్నాయి. ఉచిత పథకాలు ప్రజలను ఆర్థికంగా స్వతంత్రంగా చేయకుండా, ప్రభుత్వంపై ఆధారపడే వర్గంగా మార్చుతున్నాయి. ఇది ప్రజల గౌరవాన్ని, స్వాభిమానాన్ని, స్వతంత్రతను నెమ్మదిగా హరించేస్తోంది. ప్రజలే ప్రభుత్వంపై ఆధారపడే పరిస్థితి ఏర్పడితే, ప్రభుత్వం ప్రజలపై ఆధిపత్యం చెలాయించడం సులభమవుతుంది. ఇదే ఆధునిక ప్రజాస్వామ్యంలో కనిపిస్తున్న అత్యంత ప్రమాదకరమైన ధోరణి. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభం అని చెప్పబడినా, ఈ రోజు అది రాజకీయ పార్టీలకు అనుబంధ సంస్థలా మారిపోయింది. పెద్ద మీడియా సంస్థలు కార్పొరేట్ మూలధనంపై ఆధారపడటం వల్ల, వారి ఎడిటోరియల్ స్వతంత్రత ప్రశ్నార్థకంగా మారింది. రాజకీయ పార్టీలు మీడియాను ఉపయోగించి ప్రజాభిప్రాయాన్ని మలచడం, ప్రత్యర్థులను దుష్ప్రచారం చేయడం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం సాధారణమైంది. సోషల్ మీడియా ప్రజల చేతుల్లో శక్తివంతమైన సాధనంగా మారినా, అది కూడా ఫేక్ న్యూస్, ట్రోలింగ్, ద్వేష ప్రచారం కోసం ఉపయోగించబడుతోంది. ప్రజాస్వామ్య చర్చ స్థానంలో అరాచక వాగ్వాదం, భావోద్వేగ రాజకీయాలు, ధ్రువీకరణ రాజకీయాలు పెరుగుతున్నాయి. రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి హృదయం. ఆర్టికల్ 14 సమానత్వం, ఆర్టికల్ 15 వివక్ష నిషేధం, ఆర్టికల్ 16 సమాన అవకాశాలు, ఆర్టికల్ 19 భావ స్వేచ్ఛ, ఆర్టికల్ 21 జీవించే హక్కుఇవి కేవలం నిబంధనలు కాదు, ప్రజల మానవ గౌరవానికి హామీలు. కానీ ఈ హామీలు కాగితాలపై మాత్రమే మిగిలిపోతున్నాయి. ప్రభుత్వాలు భద్రత, జాతీయత పేరుతో భావ స్వేచ్ఛను పరిమితం చేయడం, విమర్శలను దేశద్రోహంగా చిత్రీకరించడం, ప్రజా నిరసనలను అణచివేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి తీవ్ర హానికరం. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు, ఆ హక్కును హరించడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖాళీ చేయడమే. అవినీతి భారత రాజకీయ వ్యవస్థలో ఒక నిర్మాణాత్మక సమస్యగా మారింది. ఎన్నికల ఖర్చులు అపారంగా పెరిగాయి. రాజకీయ పార్టీలు కార్పొరేట్ విరాళాలపై ఆధారపడటం వల్ల, పాలసీలు ప్రజల కోసం కాకుండా, దాతల కోసం రూపొందుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని ప్లూటోక్రసీగాధనికుల పాలనగా మార్చే ప్రమాదం కలిగిస్తోంది. ప్రభుత్వ టెండర్లు, మౌలిక సదుపాయ ప్రాజెక్టులు, భూసేకరణ, గనులు, రియల్ ఎస్టేట్, ఇవన్నీ రాజకీయకార్పొరేట్ అనుబంధాల ద్వారా నియంత్రితమవుతున్నాయి. సాధారణ ప్రజలు ఈ వ్యవస్థలో కేవలం వీక్షకులుగా మారిపోతున్నారు. ప్రాంతీయ పార్టీల రాజకీయాలు కూడా ప్రజాస్వామ్యానికి ద్వంద్వ స్వరూపాన్ని ఇచ్చాయి. ఒకవైపు అవి కేంద్రాధికారానికి ప్రతిఘటనగా, ప్రాంతీయ ఆకాంక్షలకు ప్రతినిధులుగా పనిచేశాయి. మరోవైపు, అవే ప్రాంతాల్లో చిన్న స్థాయి నియంతృత్వాలను సృష్టించాయి. ప్రాంతీయ అహంకారం, భాషా భావోద్వేగం, కుల రాజకీయాలు ప్రజలను విభజించడానికి ఉపయోగించబడ్డాయి. తెలంగాణ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్రప్రతి రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ప్రాంతీయ గుర్తింపును తమ రాజకీయ లాభాలకు ఉపయోగించుకున్నాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని ఒక విభజిత రాజకీయ మార్కెట్‌గా మార్చింది. కులం భారత రాజకీయాల కేంద్రంలో ఉంది. కుల రాజకీయాలు ప్రజలకు రాజకీయ గుర్తింపును ఇచ్చినా, అవి సమానత్వాన్ని సాధించడంలో విఫలమయ్యాయి. రాజకీయ పార్టీలు కులాలను ఓటు బ్యాంక్‌లుగా విభజించి, వాటి మధ్య పోటీని పెంచాయి. ఇది సామాజిక న్యాయం కంటే రాజకీయ గణితం ముఖ్యమయ్యే పరిస్థితిని సృష్టించింది. అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజం కుల రాజకీయాల గణితంలో చిక్కుకుపోయింది. కుల ఆధారిత రిజర్వేషన్లు అవసరమైనవే అయినా, వాటిని రాజకీయ లాభాల కోసం ఉపయోగించడం సామాజిక సంస్కరణల లక్ష్యాన్ని వక్రీకరిస్తోంది. మత రాజకీయాలు కూడా భారత ప్రజాస్వామ్యానికి తీవ్ర సవాలు. సెక్యులరిజం భారత రాజ్యాంగానికి మూల సూత్రం అయినా, రాజకీయ పార్టీలు మతాన్ని ఓటు రాజకీయాల కోసం ఉపయోగించాయి. మత ధ్రువీకరణ, ద్వేష ప్రసంగాలు, గుర్తింపు రాజకీయాలు ప్రజలను విభజించాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని ఒక నిరంతర సంస్కృతి యుద్ధంగా మార్చింది. ప్రజల ఆర్థిక, సామాజిక సమస్యలు వెనుకకు నెట్టబడి, భావోద్వేగ రాజకీయాలు ముందుకు వచ్చాయి. యువత భారత ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక వర్గం. కానీ యువత రాజకీయాల పట్ల నిరాశ చెందుతోంది. నిరుద్యోగం, విద్యా వ్యయం, ఆర్థిక అసమానతలు యువతను ప్రభావితం చేస్తున్నాయి. రాజకీయ పార్టీలు యువతను నినాదాల కోసం ఉపయోగించుకుంటున్నాయి కానీ విధానాల్లో యువతకు స్థానం ఇవ్వడం లేదు.

యువత రాజకీయాల్లోకి రావడం కష్టం, ఎందుకంటే రాజకీయ వ్యవస్థ మూసివేసిన వర్గాల చేతుల్లో ఉంది. ఇది ప్రజాస్వామ్య భవిష్యత్తుకు ప్రమాదకరం. ప్రజలు కూడా ఈ వ్యవస్థలో కేవలం బాధితులు కాదు, కొంతవరకు భాగస్వాములే. ప్రజలు భావోద్వేగ రాజకీయాలకు లోనవుతూ, తక్షణ లాభాల కోసం దీర్ఘకాలిక విధానాలను త్యాగం చేస్తున్నారు. ఓటు ఒక బాధ్యత, ఒక ఆయుధం. కానీ ప్రజలు ఆ ఆయుధాన్ని సజాగ్రత్తగా ఉపయోగించడం లేదు. ప్రజాస్వామ్యం ప్రజల చైతన్యంపై ఆధారపడి ఉంటుంది. ప్రజలు ప్రశ్నించకపోతే, ప్రభుత్వం నియంత్రణకు లోబడదు. ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్య సంస్కరణలు అత్యవసరం. ఎన్నికల నిధుల పారదర్శకత, పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం, వంశపారంపర్య రాజకీయాల నియంత్రణ, మీడియా స్వతంత్రత, న్యాయ వ్యవస్థ స్వతంత్రత, పౌర సమాజ బలపరిచే చర్యలు, ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి అవసరం. రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు, అది ఒక జీవంత ఒప్పందం. ఆ ఒప్పందాన్ని రక్షించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులకే కాదు, ప్రతి పౌరుడికీ ఉంది. భారత ప్రజాస్వామ్యం ఒక ప్రయోగం. అది సంపూర్ణం కాదు, కానీ అది మనకున్న ఉత్తమ వ్యవస్థ. దాన్ని ఖాళీ చేయడం సులభం, దాన్ని పునరుద్ధరించడం కష్టం. రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి సేవ చేయాలా, లేదా ప్రజాస్వామ్యాన్ని తమ సేవలో పెట్టుకోవాలాఇది ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రశ్న. ప్రజలు చైతన్యంతో ఉంటే, ప్రజాస్వామ్యం జీవిస్తుంది. ప్రజలు నిర్లక్ష్యంగా ఉంటే, ప్రజాస్వామ్యం ఒక ఖాళీ పద్ధతిగా మారుతుంది. ఈ దేశ భవిష్యత్తు రాజకీయ నాయకుల చేతుల్లో మాత్రమే కాదు, ప్రతి పౌరుడి ఓటు, స్వరం, చైతన్యంలో ఉంది.

# మున్సిపల్ చైర్మన్ ల ఎంపికలో అన్ని పార్టీలు బీసీలకు న్యాయం చేయాలి

**- బీసీలు కౌన్సిలర్లు అయితే చైర్మన్లుగా అగ్రకులాలకు అవకాశం కల్పిస్తారా**




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
ఈనెల 16వ తేదీన రాష్ట్రంలో జరగనున్న 116 మున్సిపల్ చైర్మన్లు 7 కార్పొరేషన్ మేయర్ ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్లుగా అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు.11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అధిక శాతం మున్సిపల్ కౌన్సిలర్లుగా బీసీలు ఎన్నికయ్యారని బీసీలలో వచ్చిన చైతన్యమే దీనికి నిదర్శనం అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలిచిన ఒకరిద్దరు అగ్రకులానికి చెందిన వారిని చైర్మన్ గా ఎన్నుకుంటే సహించేది లేదన్నారు.మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీలకు ప్రకటించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో వెంటనే జోక్యం చేసుకొని సామాజిక న్యాయం పాటించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారుద

# చెన్నరెడ్డిగూడ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మంచర్ల పికిలి

**- పికిలి కుటుంబానికి 15 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 15:**
మంచాల మండలం చెన్నారెడ్డిగూడా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంచర్ల పికిలిఅనా రోగ్యంతో మృతి చెందింది పికిలి మరణవార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పికిలిమ్మ త దేహంపైపూలమాలలువేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగ ఢ సానుభూతి తెలిపికాంగ్రెస్ పార్టీగ్రామశాఖ ఆధ్వర్యంలో 15 వేలరూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీనాయకులు మాట్లాడుతూ పికిలి కుటుంబానికికాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షు డు పగడాలశ్రీశైలంప్రధాన కార్యదర్శి గ్యారరాజు మంచాల సహకార సంఘం మాజీ డైరెక్టర్ జెనిగే వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండలఅధ్యక్షుడుముచర్ల వెంకటేష్ యాదవ్ మాజీ స ర్పంచ్ ఆంగోత్ కిషన్ నాయక్ మాజీ ఉప్ప సర్పచ్ పిడుగు పరమేశ్ మాజీ ఎంపీటీసీ రామావత్ లాలు గ్రామపంచాయతీ వార్డుసభ్యులు ఆంగోత్ లావణ్య నిట్టూబౌరమ్మ కాట్రోత్ హరియాకాట్రో త్ మధు రత్నావత్ హరియ మంచర్ల క్రాంతి కుమార్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు కావలి బిక్షపతి మాజీ వార్డు సభ్యుడు దేవసోత్ రాములు మంచర్ల గోపాల్ నిట్టూ వెంకటేష్ ఆంగోత్ ప కీర గ్యారదేవేందర్ బనావత్ శ్రీను చీమలరమేష్ రత్నావత్ స్వామి పిడుగుయాదగిరి నిట్టూ శ్రీను రామావత్ జవహర్ లాల్ కావాలి బుగ్గరాములు గ్యారభాస్కర్ మంచర్లరాములుతదితరులు పాల్గొన్నారు

# 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఎలక్షన్లకు వెళ్లాలని అర్ కృష్ణయ్య డిమాండ్



**బషీర్ బాగ్ వెలుతురు 15 ఫిబ్రవరి :**
కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా బిసి రిజర్వేషన్లు 42 శాతంకు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళతామని కొన్ని వందలసార్లు ప్రకటించి మోసం చేసి సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలకు వెళ్లి బీసీలకు అన్యాయం చేశారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు.ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.హైద్రాబాద్, బషీర్బాగ్ లో నీల వెంకటేష్,అనంతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ...గతంలో కేంద్రంనుండి రావలసిన 3 వేల కోట్లు కోల్పోతున్నామని, సర్పంచ్ ఎన్నికలు జరిపారని,మునిసిపల్ ఏరియాలో బి.సి జనాభా తక్కువ ఉందని ఎన్నికలకు వెళ్లాడన్నారు.ఇక.ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలకు జరుపడానికి ఎటువంటి కారణాలు లేవు. పైగా కోర్ట్ లో కేసులు ఉన్నాయి.కోర్ట్ కేసులు ముగిసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్ళాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ఇప్పటికి ఢిల్లీకి 64 సార్లు వెళ్లారు. ఒక్కసారి కూడా బీసీల గురించి ప్రధానమంత్రికి కలవలేదు.. కనీసం అఖిలపక్షాన్ని కూడా ఢిల్లీకి తీసుకు వెళ్లలేదు. పార్లమెంట్ లో చర్చ చేయలేదని వాపోయారు.ఎట్టి పరిస్థితులలో 42 శాతం రిజర్వేషన్లు పెంచినతర్వాత చట్ట బద్ధంగా ఎన్నికలకు వెళ్ళాలని,లేని పక్షంలో పరిస్థితులు త్రివంగా ఉంటాయని కృష్ణయ్య హెచ్చరించార

## మంచాల మండలంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా

# శివనామ స్వరంతో మారుమ్రోగిన శివాలయాలు

**- శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది**
**- కళ్యాణంలో పాల్గొన్న గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్, వార్డుసభ్యులు రాజరాజేశ్వరి దేవాలయం నిర్మాణదాత వెదిరె పాండు రంగారెడ్డి**







**మంచాల వెలుతురు ఫిబ్రవరి 15:**
మంచాల మండలం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంచాల మండలంలోని వివిధ గ్రా మాల్లో భక్తులరద్దీతో శివనామ స్వరంతో మారుమ్రోగిన శివాలయాలు మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగాభక్తులు ఉపవాస దీక్షచేసి వివిధ గ్రామాల్లోఉన్నశివాలయాలువివిధ దేవాలయవద్దకు వెళ్లి శివలింగానికి ప్రత్యేక పూజలుచేసి ఉపవాస దీక్ష విరమించారుఆరుట్లగ్రామంలోశివాల యం ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణంకనుల పండుగగా అంగరంగ వైభవంగామహిళలకోలాటాల ఆటపాటలతో శివపార్వతుల కళ్యాణంఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజుముదిరాజ్ ఆరుట్ల రాజరాజేశ్వరి దేవాలయం నిర్మాణ దాత వెదిరె పాండు రంగారెడ్డి హాజరై శివపార్వతులకు ప్రత్యే కపూజలు నిర్వహించారుఆరుట్ల గౌడసంఘంఅధ్యక్షుడు తంగడిపల్లి నరేందర్ గౌడ్ ఉపాధ్యక్షు డు సుంకరిప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో శివలింగానికికంఠమ హేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఅయ్యప్పదేవాలయంలోఅయ్యప్ప గురుస్వామి కావలి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రత్యేకపూజలు నిర్వహించారు ముదిరాజ్ సంఘంఅధ్యక్షుడు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్దమ్మగుడి వద్దఉన్న శివలింగానికి ప్రత్యేకపూజలు నిర్వహిం చారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డుసభ్యులు కొండిగారిశ్రావణ్ పందిశేఖర్ అనంగాల్ల జగన్నాథం మంకుమమత వినోద్ మందమాధవి మోహన్ రెడ్డి పున్నంరాము రావులజంగయ్య మానిపాటి భానుప్రసాద్ మాడుగులబాలమని కృష్ణగౌడ్ మొద్రిపద్మఐలయ్య లాలగారి మణెమ్మ సాతిరిసత్యం దేవాలయ కమిటీ సభ్యులు వివిధ కులసంఘాలపెద్దలుమాజీప్రజాప్రతినిధులు గ్రా మస్తులుభక్తులుపెద్దఎత్తునపాల్గొన్నారు



# మరకత శివాలయానికి పోటెత్తిన భక్తులు





**శంకర్పల్లి, వెలుతురు ఫిబ్రవరి 15:**
మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన, చళుక్య రాజులు స్థాపించిన 11 వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి మహాశవరాత్రి పర్వదినాన్ని పురస్కరించు ఆలయ కమిటీ సభ్యులచే ఉదయం 5 గంటల నుండే అభిషేకాలు, ప్రత్యేక పూజలు ప్రారంభమమయ్యాయి. పరిసర ప్రాంతాల నుండే కాకుండా నగరాల నుండి బక్తులు అధిక సంఖ్యలో రావడంతో పూజలు దర్శనానికే అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వాలంటీర్లను నియమించి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూశారు. స్వామివారి దర్శనానికి సుమారుగా మూడు నుండి నాలుగు గంటలు అధిక సంఖ్యలో రావడంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ మరియు ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కూడా చేశారు

# మున్సిపల్ చైర్మన్ పదవుల్లో బీసీలకు 60% వాటా ఇవ్వాల్సిందే గుజ్జ సత్యం




**బషీర్ బాగ్ వెలుతురు 15 ఫిబ్రవరి :**
రాష్ట్రంలో జరగనున్న 116 మున్సిపల్ చైర్మన్‌లు, ఏడు కార్పొరేషన్ మేయర్ పదవుల ఎంపికలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 60 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో సైతం బీసీలు గణనీయంగా పోటీ చేసి సుమారు 60 శాతం మంది కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా గెలుపొందారని తెలిపారు. ఇది బీసీల రాజకీయ చైతన్యానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు కలిపి మొత్తం 85 శాతం స్థానాలు సాధించగా, అగ్రకులాలకు కేవలం 15 శాతం మాత్రమే దక్కినట్లు గుర్తు చేశారు. పార్టీల వారీగా చూస్తే కాంగ్రెస్ సుమారు 85 మున్సిపాలిటీల్లో, టీఆర్ఎస్ 15, బీజేపీ 2, ఎంఐఎం ఒకటిలో గెలుపొందినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కనీసం 60 మున్సిపల్ చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించాలని, టీఆర్ఎస్ 10 చైర్మన్ పదవులు బీసీలకు ఇవ్వాలని అలాగే ఏడు కార్పొరేషన్ మేయర్ పదవుల్లో నాలుగు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరిగిన కులగణన ప్రకారం బీసీలు 56 శాతం పైగా ఉన్నారని పేర్కొంటూ, జనాభా నిష్పత్తిని పరిగణనలోకి తీసుకుని మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులు కేటాయించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ ఉన్న స్థానాల్లో బీసీలకు వైస్ చైర్మన్, డిప్యూటీ మేయర్ పదవులు ఇవ్వాలన్నారు. జనరల్ స్థానాల పేరుతో కొద్ది అగ్రవర్గాలకే పదవులు కేటాయించే పరిస్థితి ఏర్పడుతోందని, అనేక మున్సిపాలిటీల్లో 90 శాతం కౌన్సిలర్లు బడుగు వర్గాలకు చెందినవారే గెలిచినప్పటికీ, అల్పశాతం ఉన్న అగ్రవర్గాలకు చైర్మన్ పదవులు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి నిర్ణయాలను సహించబోమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని 'ఎవరి వాటా వారికే' అనే రాహుల్ గాంధీ సూత్రాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు ఐలయ్య గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత, మనోజ్ కుమార్, జోగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధుడు బొమ్మగాని ధర్మబిక్షం



**బషీర్ బాగ్ వెలుతురు 15 ఫిబ్రవరి :**
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గారి జీవితం నేటి సమాజానికి ఆదర్శం అని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం జయంతి సందర్భంగా ఆదివారం పెద్ద అంబర్పేట్ డివిజన్ -52 ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన ధర్మబిక్షం గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో నల్లగొండ జిల్లా రాచకొండ ప్రాంతం వేల ఎకరాల భూములు పంచిన గొప్ప యోధుడు ధర్మబిక్షం సూర్యాపేట,నకిరేకల్ మరియు నల్లగొండ నుండి వరసగా మూడు సార్లు శాసనసభకు ఎన్నికై వ్యాట్రిక్ సాధించి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారాని.నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ సమస్య పట్టి పిడిస్తున్న సమయంలో 1996 లో 11వ లోక్ సభ ఎన్నికల్లో 480 మంది ఫ్లోరైడ్ బాధితలు నల్లగొండ పార్లమెంట్ నుండి పోటీ చేసినప్పటికీ కూడా ఆ ఎన్నికల్లో 76 వేల మెజార్టీతో గెలిచి సంచలనం సృష్టించిన యోధుడు ధర్మబిక్షం గారని కొనియాడారు. గీతాపనివారి సంఘాలు ఏర్పాటు చేసి గౌడ కులస్థుల హక్కుల కోసం చివరి రోజుల వరకు కృషి చేసిన నాయకుడు ధర్మబిక్షం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో పలు సభల్లో ధర్మబిక్షం గారి గొప్పతనం గురించి ప్రస్థావిస్తున్నారు.కాబట్టి రాష్ట్రంలో ధర్మబిక్షం గారికి సమూచితమైన స్థానం కల్పించాలని.. కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, బిటిసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్,సిపిఐ మండల కార్యవర్గ ,చిగ్ర శేఖర్, వట్టినవనీత, ఆవుల యాదగిరి,గోపి,వినోద్, గడ్డం నరసింహ,నిరంజన్, మంగళపల్లి రవి, ఈశ్వరయ్య, ధూపం మధు, నన్నేసాఫ్, సామరాజు, దేవమ్మ, రాములు, శేఖర్,లాలప్ప బాల్ రెడ్డి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు

# దాద్ పల్లి, బండలేమూర్ గ్రామంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలో పాల్గొన్న మంచాల మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్, సర్పంచ్ నేనావత్ శాంతి రాజునాయక్ బండ లేమూర్ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్

**మంచాల వెలుతురు ఫిబ్రవరి 15:**
మంచాల మండలం దాద్ పల్లి బండలేమూర్ గ్రామాల్లో సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి దాద్ పల్లి గ్రామ సర్పంచ్ నేనావత్ శాంతి రాజునాయక్ ఆధ్వర్యంలో బండ లేమూర్ గ్రామంలో మాజీసర్పంచ్ పాత్ లోతు మంగ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలోగిరిజన ప్రజలు మయు హిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు నృత్యాలుతొ డీజే సౌండ్ డాన్సులతోఆటపాటలతో ఉ త్సహంగా పాల్గొని సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా గ్రామసర్పంచ్ శాంతిరాజునాయక్ బండ లేమూర్ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూసేవాలాల్ మహరాజ్ ఆద్యాత్మిక మార్గదర్శకుడిగా ధర్మంసమనత్వానికి ప్రతీక గా నిలిచిన ఆయన సేవలు స్మరించుకుని ఈరోజుపవిత్రదినాన్ని జరుపుకొంటున్నాము ఆయన సేవాభావం ఐక్యత వంటి గొప్ప విలువలు మన జీవితంలో



**దాదుపల్లి గ్రామంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో పాల్గొన్న మంచాల మాజీవైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ గ్రామ సర్పంచ్ శాంతి రాజు నాయక్**

ఆచరించుకొంటు సమాజ నిర్మాణాని కి కృషి చేయాలన్నారు సేవాలాల్ మహరాజ్ గారిఆశీసులతో మన గ్రామంసుఖశాంతులతో ఐక్య తతో ముందుకు సాగుదాం ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీనర్సింగ్ వెంకటేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీనర్సింగ్ అనితవెంకటేష్ గౌడ్ మరియువార్డు సబ్యులునేనావత్ పార్వతిరాజేందర్ సు నీత నేనావత్ సర్దార్ సూర్యరాజు వెంకటేష్ మాజీసర్పంచ్ లు మాజీ ప్రజాప్రతినిధులుగ్రామ ప్రజలుగిరిజనపెద్దలు తదితరులుపాల్గొన్నారు



**బండాలేమూర్ గ్రామంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలుఘనంగా నిర్వహిస్తున్న గిరిజన**

# శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా ఝరాసంగంలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి సంప్రదాయబద్ధంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు, రుద్రార్చనలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, శాంతి, సుభిక్షం కోసం దేవుని ఆశీస్సులు కోరుతూ మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లపై మంత్రి అధికారులతో మాట్లాడి, భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించినట్లు సమాచారం. మంత్రి వెంట ఆందోల్‌జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కౌన్సిలర్ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు జగన్మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, మునుపెల్లి అధ్యక్షులు సతీష్, ధనుంజయ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ సునీత హనుమంతరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి శివనామస్మరణతో భక్తిరసాన్ని ఆస్వాదించారు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక అర్చనలు చేసిన వై. నరోత్తం





**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం పలు పుణ్యక్షేత్రాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఝరాసంగం ప్రాంతంలోని ప్రసిద్ధ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఆయన, స్వామివారికి అభిషేకాలు, రుద్రార్చనలు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, సుభిక్షం కోసం దేవుని ఆశీస్సులు కోరుకున్నారు. అనంతరం కుప్పానగర్ గ్రామంలోని గుబ్బడి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే బర్దిపూర్‌లోని దత్తగిరి ఆశ్రమం ను సందర్శించి ఆశ్రమాధిపతుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వై. తరుణ్, మాజీ సర్పంచ్ శంకర్, జి. నర్సింలు, యస్. గోపాల్, సంఘమేశ్వర్, చెంగల్ జైపాల్, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శివరాత్రి మహోత్సవాలు భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని, ఈ పర్వదినం ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం నింపాలని వై. నరోత్తం ఆకాంక్షించారు.

## భువనగిరిలో ఈతకు వెళ్లి విద్యార్థి మృతి



**భువనగిరి ఫిబ్రవరి 15,(వెలుతురు న్యూస్ ):** భువనగిరి స్వర్ణగిరి ఆలయ సమీపాన తెలంగాణ గురుకుల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన బాల ఆకాష్ అనే పదో తరగతి విద్యార్థి బావిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీలకే ఇవ్వాలి

### - పల్లగొర్ల మోదీరాందేవ్



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 15:** ఈ నెల 16వ తేదీన జరగనున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పదవిని బీసీ అభ్యర్థులకు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ కోరారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 60 శాతం ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఒక బీసీ అభ్యర్థి కూడా చైర్మన్‌గా ఎన్నిక కాలేదని, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను దృష్టిలో ఉంచుకుని ఈసారి చైర్మన్ పదవిని వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపులో కీలక పాత్ర పోషించిన బీసీ సమాజాన్ని గుర్తించి, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పదవులను బీసీ అభ్యర్థులకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహా శివరాత్రి సందర్భంగా సిద్ధి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 15:** మహా శివరాత్రి పురస్కరించుకొని నార్కట్పల్లిలోని శ్రీ శ్రీ శ్రీ సిద్ధి రామలింగేశ్వర స్వామి ఆలయంలో వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు ఘనంగా నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అలాగే పుట్టపాక మురళి పంతులు ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్లు సంతోష్ కుమార్, అంజలి దుర్గా, కార్యదర్శులు పసునూరి సంపత్, సుమ, కోశాధికారి గర్రె వెంకన్న పాల్గొన్నారు. చార్టెడ్ ప్రెసిడెంట్ దేవరశెట్టి నారాయణ, రుక్మిణి, పాల్వాయి ప్రసాద్, బండారు శ్రీనివాసులు, గీత, కందగట్ల శ్రీనివాసు, పబ్బత్ శేఖర్, ప్రసాద్, మంచికంటి శ్రీనివాస్, రత్నావతి, పసునూరి రాణి, గర్రె కళావతి, రంగ పద్మ తదితరులు హాజరయ్యారు.

## మోత్కూర్ మున్సిపాలిటీ 5 వ వార్డ్ నుండి గెలిపొందిన స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ లో చేరిక



**మోత్కూర్, ఫిబ్రవరి 15,(వెలుతురు న్యూస్):** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో బుజిలపురం 5వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిసిన మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి గారు స్థానిక తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకిచేరడం జరిగింది. వీరితోపాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది వీరి వెంట కాంగ్రెస్ నాయకులు ఐతి లక్ష్మీ నరసింహారెడ్డి,చింతల రాజిరెడ్డి ,చింతల సందీప్ రెడ్డి, మహమ్మద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు

## నార్కట్ పల్లి ఆర్టీసీ ప్రహరీ గోడ వెంబడి వ్యాపార సముదాయాలకు పర్మినెంట్ గా పర్మిషన్ ఇచ్చారా

- గ్రామపంచాయితీ కార్యదర్శి పర్మినెంట్ షెడ్ల నిర్మాణం చేస్తుంటే పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారు
- ఇప్పటికైనా ట్రాపిక్ సమస్య దృష్టిలో పెట్టుకొని పర్మినెంట్ షెడ్ల అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలి.
- జెనిగె కనకయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నార్కట్పల్లి వెలుతురు ఫిబ్రవరి 15:** ఆర్టీసీ ప్రహరీ గోడ పక్కన పెర్మనెంట్ షెడ్ నిర్మాణాలపై అనుమతుల విషయమై వినతి. నమస్కారం. నార్కట్పల్లి ఆర్టీసీ ప్రహరీ గోడను ఆనుకొని కొంతమంది చిన్న వ్యాపారులు జీవనోపాధి కోసం దుకాణాలు నిర్వహిస్తున్నారు. అయితే ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు అక్కడ ఐరన్ రాడ్లతో శాశ్వత (పెర్మనెంట్) నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే నేపథ్యంలో ఇతర దుకాణదారులు కూడా పెర్మనెంట్ షెడ్ నిర్మించేందుకు అనుమతి కోరుతున్నారు. కాబట్టి ఈ నిర్మాణాలకు సంబంధించి గ్రామపంచాయతీ నుంచి అధికారికంగా అనుమతి ఇచ్చారా? లేదా కొంతమంది వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉందా? అనే విషయాన్ని దయచేసి స్పష్టంగా తెలియజేయగలరు. ఇతర దుకాణదారులు కూడా పెర్మనెంట్ షెడ్లు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నందున, దీనిపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరుతున్నాము.

## మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 15:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో గల శ్రీ శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నల్గొండ పట్టణంలోని ఛాయా సోమేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన పూజల్లో కూడా ఆయన పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పర్వదినాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

- శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ సర్పంచ్‌లు.
- శివనామ స్మరణతో మారుమోగిన దేవాలయాలు





**గుండాల, ఫిబ్రవరి 15 (వెలుతురు):** గుండాల మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. శివనామ స్మరణతో శివాలయాలు మారుమోగగా, తెల్లవారుజాము నుంచే భక్తులు అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. మధ్యాహ్నం నుండి భక్తులు బారులు తీరగా శివపారాయణం చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలో రమేష్ శర్మ, శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవం వేద మంత్రాల నడుమ ఘనంగా జరిగింది. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, భార్గవి, మరిపడిగా గ్రామంలో సర్పంచ్ గూడబ్ కుమార్, ఉప సర్పంచులు ఆవుల సాయిప్రసాద్, చొప్పరి సోమయ్య,వార్డు సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పర్వదినం సందర్భంగా గ్రామాల్లో భక్తి పారవశ్యం నెలకొని రాత్రంతా జాగరణ నిర్వహించారు.

## సర్వం శివోహం..

### మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు



**నార్కట్ పల్లి, వెలుతురు ఫిబ్రవరి 15 :** సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి నీ దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, దాసరి గూడెం సర్పంచ్ ఉప్పల వెంకటరెడ్డి, ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎల్లెందుల కిట్టు, వారాల రమేష్, వద్దే భూపాల్ రెడ్డి, గడుసు శశిధర్ రెడ్డి, రేగటి నవీన్ రెడ్డి, మల్కా శంకర్, గౌరీ దేవి లక్ష్మయ్య, చీర లింగయ్య, కూకుట్ల గణేష్, పున్నపురాజు వెంకన్న, మిట్టే శంకర్ రెడ్డి, కూకుట్ల శ్రీకాంత్, గాదరి శంకర్, గౌరీ దేవి రాజు, ఒంటెపాక శివ, శేఖర్, వనం సతీష్, కట్ట సాయి, శంకర్ పాల్గొన్నారు.

# మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గా గడ్డం స్వప్న ?

- రేపే గెలుపొందిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం
- అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

**మోత్కూర్, ఫిబ్రవరి 15,(వెలుతురు న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్ గా 6వ వార్డు కౌన్సిలర్ గడ్డం స్వప్న గారిని దాదాపు ఖరారు చేసే యోచనలో స్థానిక కాంగ్రెస్ అధిష్టానం ఉన్నట్లు సమాచారం.మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, ఒక వార్డు లో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. కాంగ్రెస్ గెలిచిన ఎనిమిది వార్డుల కౌన్సిలర్లు క్యాంపులో ఉన్నారు. చైర్మన్ పదవి ఎస్సి మహిళకు రిజర్వ్ కావడంతో ఎస్సి స్థానం 6వ వార్డు నుంచి గెలిచిన గడ్డం స్వప్న సోమనర్సయ్య, జనరల్ స్థానం నుంచి గెలిచిన మెంట రమణనగేష్ తీవ్రంగా పోటీ పడ్డారు. చైర్మన్ ఎంపిక విషయంలో ఎమ్మెల్యే సామేల్ గడ్డం స్వప్నకే ఇవ్వాలని పట్టుబట్టినట్టు తెలిసింది. సామాజిక సమీకరణాల్లో ఎస్సి, బీసీ కాంబినేషన్ లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక చేస్తే బాగుంటుందని, వచ్చే మార్కెట్ చైర్మన్ పదవుల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డికి మోత్కూర్ మార్కెట్ చైర్మన్ ఇస్తే సామాజిక సమీకరణాలు లెవల్ అవుతాయని ఎంపీ ప్రతిపాదన పెట్టినట్టు సమాచారం.

ఒకానొక దశలో ఎవరూ పట్టు విడువక పోవడం, ఎవరి ప్రయత్నాల్లో వారు ఉండటంతో చైర్మన్, వైస్ చైర్మన్ లను మీరే నిర్ణయించండి.. అని కౌన్సిలర్లే చీటీలపై పేర్లు రాసి సూచించాలని చెప్పినట్టు తెలిసింది. చర్చలు.. బుజ్జగింపులతో ఎట్టకేలకు చైర్మన్ గా గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ గా పల్లెర్ల వెంకన్న లను ఖరారు చేసినట్టు సమాచారం. ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ గెలుపొందిన కౌన్సిలర్లకు ప్రమాణ స్వీకారంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం ఫామ్–2 పత్రాలు అందజేశారు. సోమవారం మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లను కౌన్సిలర్లు ఎన్నుకుంటారు.

# నూనెగూడెంలో ఉమామహేశ్వర దేవాలయ ప్రధమ వార్షికోత్సవం



**గుండాల, ఫిబ్రవరి 15 (వెలుతురు):** గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో శ్రీ వినాయక కుమారస్వామి, నవగ్రహ, నందీశ్వర, ప్రసన్నాంజనేయ సహిత ఉమామహేశ్వర దేవాలయ ప్రధమ వార్షిక వారోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూనెగూడెం సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా సాగాయి.ఉత్సవాల సందర్భంగా గణపతి పూజ, ఆంజనేయ స్వామి పూజ, శాంతి హోమంతో పాటు పూర్ణాహుతి, నవగ్రహాల పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఉమామహేశ్వర స్వామివారిని గ్రామంలో ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో స్వామివారికి హారతులు సమర్పించారు.అనంతరం ఉమామహేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు స్వామివారుల ఆశీర్వాదాలు పొందారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అండెం సంజీవరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మద్దేపురం కొండమ్మ పరశురాములు, అండెం వెంకటరెడ్డి, ఆలేటి కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గన్న సురేందర్ రెడ్డి, కార్యదర్శి అండెం రాజశేఖర్ రెడ్డి, మలిపెద్ది మధుసూదన్ రెడ్డి తదితర కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించిన సేవాసమితి సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.

# జనరల్ వార్తలు

## రామంతపూర్ మార్కండేయ దేవాలయంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**బషీర్ బాగ్ వెలుతురు 15 ఫిబ్రవరి :**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఇంద్రనగర్ రామంతాపూర్ శ్రీ మార్కొండే య దేవాలయం లో తెల్లవారుజామున నుండి బారి సంఖ్యలో భక్తులు క్యూ లైన్ లో వెళ్తూ ఆ మహా శివయ్యను దర్శించుకొని భక్తులు పాలాభిషేకం చేసి మేము కోరుకున్న కోరికలు తీర్చమని వేడుకున్నారు మార్కండేయ దేవాలయం కొన్ని ఏండ్లుగా భక్తులతో కిటకిట లాడుతున్న దేవాలయం ఇక్కడ భక్తుల నమ్మకం చాలా ఉంటుంది కొన్ని కోరికలు తీర్చే దైవంగా భావిస్తారని ఆలయ కమిటీ చెప్తున్నారు. అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి జనరల్ సెక్రెటరీ విజయప్రకాష్ ట్రెజరర్ బాలచందర్ దేవస్థాన కమిటీ చైర్మన్ జొన్న వెంకటయ్య వర్గాల పెంటయ్య వైస్ చైర్మన్ డి సి కమిటీ వనం యాదగిరి అడ్వైజర్ రామ్ నర్సయ్య గుండ్ల రవి రాపోలు రామచందర్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు అందరూ పాల్గొన్నారు

## బుగ్గ తండాలో సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**- పాల్గొన్న అరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నుకం రాజు ముదిరాజ్**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 15**
మంచాలమండలం ఆరుట్ల గ్రామపంచాయతీ పరిధిలోనిబుగ్గతండాలో గిరిజనులు సేవాలాల్ మ హారాజ్ 287వ జయంతి వేడుకలు కాట్రోతూవెంకటేశ్ నాయక్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహిం చారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటిశోభాకుమార్ ఉపస ర్పంచ్ నుకంరాజు ముదిరాజ్ హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నమ స్కరించుకున్నారు ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు సాతిరిసత్యం మొర్రి ఐలయ్య పున్నంరాము మంద మాధవి మోహన్ రెడ్డి మంకుమమతా వినోద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహమ్మద్ జానీపాషా గొర్ల కాపరులసంఘం అధ్యక్ష కార్యదర్శులు చిందంజంగయ్య,బైకనిమహేందర్ యాద వ్ పెద్దలు కొండూరు దాసరమోని శేఖర్ యువనాయకులు పోలమోని శ్రీకాంత్ నీళ్ల శివబుగ్గ తాం డ యువకులు దాంలానాయక్ చందు శ్రీను లచ్చిరాంసుధాకర్ జగన్ నర్సురాంనాయక్ ఉదయ్ లుపాల్గొన్నారు

## ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసి లకు తీవ్ర అన్యాయం.



**బషీర్ బాగ్ వెలుతురు 15 ఫిబ్రవరి :**
ఓసి లను కించపర్చుతో చేసిన వ్యాఖ్యలను బీసీ సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్య క్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఉపసంహరించుకుని బేషరతు క్షమాపణలు చెప్పాలని ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేసారు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఓసి లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆరోపించారు. ఓసి లకు కోలుకోని దెబ్బ తలిగి రగిలి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలో ఆయన మాట్లాడుతూ జనరల్ అంటే రెడ్డి , రావుల రిజర్వేషన్ కాదని బీసీ సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఓసి లను అవహేళన చేసే విధంగా కించపర్చుతూ శనివారం భువన గిరిలో చేసిన వ్యాఖ్యలను ఆయన అహంకార ధోరణికి నిదర్శనమని మండి పడ్డారు. ఓసి లకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పాలకులు ఓటు బ్యాంక్ రాజకీయాలతో కుట్రలకు తెర లేపడం తో ఓసి లకు తీవ్ర అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. మున్సిపల్ వార్డు, డివిజన్ ల రిజర్వేషన్ల లో ఓసి లు 70నుంచి 80శాతం ఉన్న చోట బీసీ ఎస్సీ ఎస్టీ లకు రిజర్వు చేశారని ఇక్కడ ఓసి లకు అవకాశం లేకుండా పోయిందని, ఓసియేతరులు 70 నుంచి 80శాతం ఉన్న చోట జనరల్ స్థానాలుగా రిజర్వు చేశారని దీంతో ఇక్కడ ఓసి లకు విజయావకాశాలు లేకుండా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసి లకు అవకాశాలు లేకుండా చేసి ఏదో ఘనవిజయం సాధించామని బీసీ సంక్షేమ సంఘాల నాయకుల విర్రవీగుతూ ఓసి లను అవహేళన చేస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం తక్షణమే తన వ్యాఖ్యలను ఉప సంహరించుకొని బేషరతు క్షమాపణలు చెప్పాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు.

## నారాయణగూడ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదేశ్వర్ ను శాలువా కప్పి సన్మానించిన మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
ఆదివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని విటల్వాడీలో మల్కోటి పార్క్ ఎదురుగా ఉన్న శివాలయానికి నారాయణగూడ పోలీస్ ఇన్స్పెక్టర్ సైదేశ్వర్ విచ్చేసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. వారికి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ గుడి కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. వారితోపాటు ఎస్సై శ్రీకాంత్, సాయి సందీప్ తదితరులు పాల్గొన్నారు.





రంగారెడ్డి జిల్లాలోని మంచాల మండల కేంద్రంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి క్షేత్రంలో (శృంగేరి జగద్గురు మహాసంస్థానం ఆధ్వర్యంలో) శ్రీ ఉమామహేశ్వర స్వామివారి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం ఆదివారం రోజున ప్రాతఃకాలంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు ఉమామహేశ్వరుల కల్యాణోత్సవాన్ని ధర్మకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచాల గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
క్షేత్రంలోని వివిధ ఆలయాలను సందర్శించిన భక్తులు స్వామివారిని దర్శించి తమ కోరికలను సమర్పించి, ఉపవాస దీక్షలను సాయంత్రం భక్తి భావంతో విరమించారు.

**ఇట్లు**
**ధర్మకర్తలు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి క్షేత్రం మంచాల మండలం, రంగారెడ్డి జిల్లా**

## ఉప్పల్‌లో మహాశివరాత్రి వేడుకలు
## పలు శివాలయాల్లో ప్రత్యేక పూజల్లో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు





**ఉప్పల్, ఫిబ్రవరి 15:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని పలు శివాలయాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్‌లోని సహస్ర రామలింగేశ్వర స్వామి దేవాలయం మరియు మీర్పేట్ హెచ్‌బి కాలనీలోని కైలాషగిరి మల్లికార్జున స్వామి దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, ఈఓ శ్రీనివాస్, అంజి రెడ్డి, సీతారాం రెడ్డి, విటల్ నాయక్, పెద్ది నాగరాజ్, పాకాల రాజు, అల్లురయ్య, పెద్ది శ్రీనివాస్, అజీజ్, భూపాల్ రెడ్డి, టిల్లు యాదవ్, నరసింహ, శ్రీకాంత్ రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, లింగం, వెంకట్రావు, అనిల్, ఉష, భవాని, సునీత, రాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే మీర్పేట్ హెచ్‌బి కాలనీ అధ్యక్షుడు పోలేపకా అంజయ్య, శ్రీనివాస్ ముదిరాజ్, మల్లికార్జున్, ఉదయ్ కిరణ్, సమ్మయ్య, అనిల్ గుప్తా, సురేష్ గౌడ్, జెమిని, రాజేష్, నవీన్, నిక్కి గౌడ్, రమేష్, సురేష్, సునీత, రాజేశ్వరి, ప్రణీత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, యాదయ్య, ప్రభాకర్, శివ గుప్తా మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని శివుని ఆశీర్వాదాలు పొందారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## మహాశివరాత్రి వేడుకల్లో జన సేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్...

**కూకట్ పల్లి ఫిబ్రవరి 15 వెలుతురు:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్ కాలనీ లోని శ్రీ హరిహరక్షేత్ర దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి గతంలో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని, భక్తులు శివారాధన ద్వారా శాంతి, సౌఖ్యాలు పొందాలని ఆకాంక్షించారు. ప్రాంత ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పూజా కార్యక్రమాలలో జనసేన



పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్, బందిరెడ్డి గోపి, అలాగే గుడి కమిటీ సభ్యులు బిక్షపతి గౌడ్, వెంకటపతి రాజు, సత్యనారాయణ, నాగేంద్ర కుమార్, మన్నెమ్మ, వర్రె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 15 వెలుతురు:**
కూకట్ పల్లి జోన్ పాపిరెడ్డి నగర్‌లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయంలో ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని, భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, సీనియర్ నేతలు నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవ్ రెడ్డి, బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ఆలయ చైర్మన్ ధర్మరావు, అధ్యక్షుడు ఆడెపు ప్రభాకర్, బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత్ రెడ్డి, కోశాధికారి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు..

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్, ఫిబ్రవరి 15..**
తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పూజలు నిర్వహిస్తున్న మురళీధర్ ఆచార్యులు గారు... పాల్గొన్న మహిళా భక్తులు.. పూజ అనంతరం తీర్థప్రసాదాలు పంచిన శాగం తిరుపతిరెడ్డి-మంగమ్మ దంపతులు.. ఒంటెద్దు జగన్మోహన్ రెడ్డి, సొమ్మ దంపతులు, వెన్నపూసల శ్రీనివాస్ రెడ్డి, పుష్పలత



దంపతులు,పూజ లలో పాల్గొన్న తిరుమలగిరి గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ,సైదులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాగం మంగమ్మ లింగారెడ్డి, దేవస్థాన కమిటీ మెంబర్ నల్లబోతు సైదయ్య దంపతులు, గాలి సైదిరెడ్డి మంగమ్మ దంపతులు, శాగం పద్మ వెంకట్ రెడ్డి, శాగం సైదిరెడ్డి నాగమణి,పసుపులేటి కృష్ణ జ్యోతి దంపతులు, మండల జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు నంది బిక్షం,చవ్వ సుజ్ఞాని, కరుముల సునీత, మహేశ్వరం పాపమ్మ,రాచమల్ల ఆంజనేయులు దంపతులు, ప్రశాంత్, సురేష్, కోమల్ల సైదులు,తిరుమలగిరి గ్రామ యువతపాల్గొన్నారు

## మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు



**పఠాన్ చెరువు వెలుతురు ఫిబ్రవరి 15:**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో గల మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు. మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు .. వివేకానంద నగర్‌లో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 15 వెలుతురు:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ లోని రామకృష్ణ వీధిలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు గుండడి రవీందర్ కుమార్, లావణ్య దంపతులు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మహా శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగానికి పాలు, పన్నీరు, తేనె తదితర ద్రవ్యాలతో అభిషేకం చేసి భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి శు భసందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసి శివలింగానికి పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు పొందాలని కోరారు. రవీందర్ కుమార్ మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి రోజంతా అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి పిబ్రవారి 15 వెలుతురు:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి గ్రామంలోని పాత శివాలయం, దీనబంధు కాలనీలో ఉన్న శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులతో కలిసి ప్రార్థనలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాశివరాత్రి రోజు మహాదేవుని దర్శనం చేసుకోవడం, పూజలు చేయడం ఎంతో పుణ్యప్రదమని తెలిపారు. ప్రాంత ప్రజలు శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని, స్వామివారి కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమాలకు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి.

## రంగుండ్ల గ్రామంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్,ఫిబ్రవరి 15:**
రంగుండ్ల గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అత్యంత ఉత్సాహంగా ఆనందదాయకంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడినవి. ముఖ్య అతిథులు తాజా మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ తిరుమలగిరి మండల సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు రంగుండ్ల గ్రామ సర్పంచ్ ఆంగోత్ గోపాల్ నాయక్ రంగుండ్ల గ్రామ ఉప సర్పంచ్ బంగారి మన్య నాయక్ రంగుండ్ల గ్రామ మాజీ సర్పంచ్ అంగోతు నీలావతి కోటియా నాయక్, అంగోత్ భగవాన్ నాయక్ మాట్లాడుతూ గ్రామ యువకులు ముందుండి జయంతిని స్ఫూర్తిదాయకంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. కమ్యూనిటీ భావనతో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ బోగ్ బండారు కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.

## మహాశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి... సత్యం శ్రీరంగం....

**కూకట్ పల్లి ఫిబ్రవరి 15 వెలుతురు:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు శివాలయాల్లో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లాపూర్ వి.రామారావు నగర్‌లోని శ్రీ విఘ్నేశ్వర శివపార్వతి ప్రసన్నాంజనేయ నవగ్రహ నాగదేవత ఆలయం, ఫతేనగర్ డివిజన్‌లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం, శ్రీ శ్రీ శ్రీ పాపనాశేశ్వర స్వామి దేవస్థానం, అలాగే కూకట్ పల్లిలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వేద బ్రాహ్మణ



పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, "నీలకంఠుడైన మహాదేవుని కరుణా కటాక్షం ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి జీవితంలో ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాన్ని నింపాలి" అని ఆకాంక్షించారు. "అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతి ప్రసరించే శివతత్త్వం మనందరినీ సన్మార్గంలో నడిపించాలి" అని పేర్కొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే దైవం బోళా శంకరుడని, స్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలంతా అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా జీవించాలని ప్రార్థించారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి భావంతో నిర్వహిస్తున్న భక్తులకు పరమశివుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు డా. సత్యం శ్రీరంగం ను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సూరజ్ తివారి, కుక్కల రమేష్, కృష్ణ రాజ్ పుత్, నర్సింహా యాదవ్, సత్యం, సప్పిడి భాస్కర్, ఆలయ చైర్మన్ జి. నాగేశ్వరరావు, ధర్మకర్త శ్రీకాంత్ ముదిరాజ్, గిరిధర్, అహ్మద్, భారతమ్మ, వరహాల స్వామి, వినయ్ ముదిరాజ్, గుండా జ్యోతి, రామేశ్వరి, రాము తదితరులు, స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ల ఎంపికలో అన్ని పార్టీలు బీసీలకు న్యాయం చేయాలి

**- బీసీలు కౌన్సిలర్లు అయితే చైర్మన్లుగా అగ్రకులాలకు అవకాశం కల్పిస్తారా**



**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 15:**
ఈనెల 16వ తేదీన రాష్ట్రంలో జరగనున్న 116 మున్సిపల్ చైర్మన్లు 7 కార్పొరేషన్ మేయర్ ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్లుగా అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. 11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అధిక శాతం మున్సిపల్ కౌన్సిలర్లుగా బీసీలు ఎన్నికయ్యారని బీసీలలో వచ్చిన చైతన్యమే దీనికి నిదర్శనం అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలిచిన ఒకరిద్దరు అగ్రకులానికి చెందిన వారిని చైర్మన్ గా ఎన్నుకుంటే సహించేది లేదన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీలకు ప్రకటించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో వెంటనే జోక్యం చేసుకొని సామాజిక న్యాయం పాటించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

## సూర్యాపేట జిల్లాకు బొమ్మగోని ధర్మ బిక్షం జిల్లా అని పేరు పెట్టాలి

**స్వతంత్ర సమరయోధుడు బొమ్మగోని ధర్మభిక్షం 104వ జయంతి సందర్భంగా ఆయన చేసినటువంటి సేవలను స్మరించుకున్న బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**సూర్యాపేట జిల్లా వెలుతురు ఫిబ్రవరి 15:**
స్వాతంత్ర్య సమరయోధుడు,పీడిత వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ధర్మభిక్షం 104వ జయంతి సందర్భంగా ఆయన చేసినటువంటి సేవలను బీసీ




జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ స్మరించుకున్నారు. కామ్రేడ్ బొమ్మగోని ధర్మ బిక్షం గౌడ్ గారు ఎంపీగా ఎమ్మెల్యేగా ఉంటూ గీత కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పీడిత ప్రజల కోసం లోక్ సభ మరియు అసెంబ్లీలో పోరాడే వారని అనునిత్యం పేదల సంక్షేమం కోసం పోరాడి వారి హక్కుల సాధన కోసం కృషి చేసే వారిని సూర్యాపేట అన్న ఆ ప్రాంత ప్రజలన్న ఆయనకు ఎనలేని మమకారం ఉండేదని అందుకే రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

## యూరియా డీలర్లు తప్పకుండా నిబంధనలు పాటించాలి

**- వ్యవసాయ అధికారి రామన్నపేట ఏజాజ్ అలీఖాన్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 15:**




మండల వ్యాప్తంగా డీలర్లు ఎవరైతే యూరియా స్టాక్ రిసీవ్ చేసుకున్నారో వారు సోమవారం ఉదయం 10 గంటలకు మాత్రమే రైతులకు బుకింగ్కి అవకాశం ఇవ్వాలి. ఉదయం 10 గంటల లోపు బుకింగ్ కి అవకాశం ఇవ్వొద్దు. ఈ విషయాన్ని అందరూ ఫర్టిలైజర్ డీలర్లు చూసే తప్పకుండా అనుసరించాలి. ఇప్పటినుండి ప్రతి ఒక్క డీలర్ పై విధంగా ఆదివారం స్టాక్ రిసీవ్ చేసుకున్నట్లయితే సోమవారం ఉదయం 10 గంటలకు లేదా 10 గంటల తర్వాత స్టాక్ రిసీవ్ చేసుకున్నట్లయితే మధ్యాహ్నం 3 గంటలకు మాత్రమే రైతులకు బుకింగ్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలి. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకొని ఫాలో కావాలని పత్రికా ప్రకటనలో తెలిపినారు.

## కామ్రేడ్ బొమ్మగొని ధర్మబిక్షం గౌడ్ జయంతి సందర్బంగా విగ్రహానికి పూలమాలలు వేసిన సురిగి నరసింహ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
ఆదివారం రోజున బొమ్మగోని ధర్మ బిక్షం గౌడ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం రోజున అబ్దుల్లాపూర్ మెట్టు టౌన్ హైదరాబాద్లో కామ్రేడ్ మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు రజాకార్లను తరిమికొట్టిన ధీరుడు బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ గారి విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్ జర్నలిస్టు కోరే యాదగిరి మునుకుంట్ల బలరాం గౌడ్ మును కుంట్ల శ్రీనివాస్ గౌడ్ జాజుల ప్రభాకర్ గౌడ్ వేముల నరసింహ గౌడ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## శివనామస్మరణతో మహాశివరాత్రి అభిషేకం పూజలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు



**కేసముద్రం వెలుతురు ఫిబ్రవరి 15:**
కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని కాకతీయుల శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివనామ స్మరణతో దేవాలయ అర్చకులు వరంగంటి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సూరయ్య, పెద్దలు విజయపాల్ రెడ్డి, కాట్రపల్లి యువత తో కలిసి అభిషేకం అర్చన చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కొన్నేళ్లుగా ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆ మహాశివుడు,త్రినేత్రుడు ఆశీర్వాదశీ అందేలా నాతో పూజలు చేపించి, నాకు అండగా నిలుస్తున్న గ్రామ పెద్దలకు, యువతకు మహాశివరాత్రి శు భాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు సమ్మిగౌడ్.. ఈ పూజా కార్యక్రమంలో వీరితోపాటు గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య,ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి రావుల విజయపాల్ రెడ్డి,సామల నర్సయ్య,చాగంటి రాము,మోడెం రాజు,కొండపల్లి రాకేష్ రెడ్డి, పలుస రాకేష్ గౌడ్,శీలం మహేష్ చీకటి ప్రశాంత్ ఎదురబోయిన సునీల్ గుడ్ల శ్రీనివాస్ బూర రాజకుమార్ మొలకల విశాల్ యశ్వంత్ సంధ్య సందేపాక వెంకన్న బొంత వెంకన్న తదితరులు పాల్గొన్నారు..



## రాచకొండను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**నారాయణపూర్ వెలుతురు ఫిబ్రవరి 15:**
సంస్థాన్ నారాయణపూర్ మండలం రాచకొండ గ్రామంలో రాచకొండ పర్యాటక ఉత్సవాలు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి గారితో కలిసి పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చారిత్రక శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచకొండ ప్రాంతం ఎన్నో దశాబ్దాల క్రితమే ఒక రాజ్యానికి రాజధాని కేంద్రంగా వెలసిల్లిందని ఈ ప్రాంతమంతా నాటి నుండే శైవ క్షేత్రాలతో ఆధ్యాత్మికతను సంతరించుకుందని గుర్తు చేశారు శైవం విరాజిల్లిన ఈ ప్రాంతం లో నాటి చారిత్రక ఆధ్యాత్మిక శోభను మళ్లీ తిరిగి తీసుకురావడానికి నా సాయశక్తులా కృషి చేస్తానన్నారు.. రాబోయే కాలంలో రాచకొండ ప్రాంతాన్ని చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు.

## పరమ శివుని కృపతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలి

**- మనకు ఎంత శక్తియుక్తులు ఉన్నప్పటికీ దేవుడి కృప లేనిది ఏది చేయలేం**

**- పుల్లెంల గ్రామ శివాలయ అభివృద్ధికి సహకరిస్తా**

**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**చండూరు వెలుతురు ఫిబ్రవరి 15:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చండూరు మండలం పుల్లెంల గ్రామంలోని శివాలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు గౌరవ



మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి గారితో కలిసి పుల్లెంల గ్రామానికి చేరుకున్న గౌరవ ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు .. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణ ప్రక్రియను ప్రారంభించారు.. పురాతన ఆలయ అభివృద్ధికి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 10 లక్షల ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు... ప్రభుత్వం తరఫున ఆలయానికి రావడానికి సిసి రోడ్డు పనులు ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు చెప్పడతామన్నారు... మనకు ఎన్ని శక్తియుక్తులు వున్నా దేవుడి దయ లేనిది ఏమీ చేయలేమన్నారు.. ఆ పరమశివుని కృపతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు....

## ఫిబ్రవరి 17న ఇందిరాపార్క్ వద్ద గీతా వృత్తిదారుల నిరాహార దీక్ష

**- ఉమ్మడి కరీంనగర్ హుజురాబాద్ ప్రాంతాలనుండి గీతా వృత్తిదారులు దీక్షకు తరలి రండి.**

**- జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు సర్వాయి పాపన్న మోకుదెబ్బ(గౌడ సంఘము)**

**జమ్మికుంట వెలుతురు ఫిబ్రవరి 15:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత వృత్తిదారుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన కల్లు గీతా కార్మిక సంఘశీ ఆధ్వర్యంలో అన్ని సంఘాల మద్దతుతో ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీతా వృత్తిదారులు పార్టీలకు అతీతంగా వాటర్ బాటిల్ సద్దిమూటతో స్వచ్ఛందంగా తరలి రావాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు. ఈరోజు జమ్మికుంటలో ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతు చెట్టు మీదికెల్లి పడి పిట్టల్లా రాలి పోతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు ఐన లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలకు పైగా అవుతున్న 830 పై గీతా వృత్తిదారులకు ఎక్స్‌గ్రేషియా రాక ఎదిరి చూస్తున్నారని తక్షణమే బడ్జెట్ విడుదల చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర బడ్జెట్లో గీత వృత్తిదారులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే



కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా 5 వేల కోట్లు కేటాయించి గీత వృత్తిదారుల సంక్షేమానికి ఖర్చు చేయాలని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు కూడా ఇవ్వటం లేదని మండి పడ్డారు. ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి గారికి మరియు అనేకసార్లు అధికారులకు మంత్రుల దృష్టికి తీసుకుపోయామని ఐన స్పందన లేదని అందుకే ఈ మహాధర్నా అన్ని సంఘాల మద్దతుతో నిర్వహిస్తున్నామని వీరస్వామిగౌడ్ అన్నారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షకు పూనుకున్నామని ఈ కార్యక్రమంలో గీత వృత్తిదారులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతం నుండి తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## సిపిఐ పార్టీ మాజీ ఎంపీ , బొమ్మగాని ధర్మబిక్షం కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి.

- సూర్యాపేట జిల్లాకు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మబిక్షం పేరు ఖరారు చేయాలి..
- గీతా పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్..



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 15:**
మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద గీత పని వారల సంఘం ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ మాజీ ఎంపీ గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ,స్వాతంత్ర పోరాట యోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, బొమ్మగాని ధర్మబిక్షం 104వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించి గీత పని వారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గీత పని వారల కోసం, వారి హక్కుల కోసం తన జీవిత కాలాన్ని త్యాగం చేసి వారి హక్కులపై పోరాడి ఎన్నో చిరస్మరణీయ విజయాలను సాధించిన బొమ్మ గాని ధర్మబిక్షంకాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ,అదేవిధంగా వారి జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి నేటి తరం యువతకు తెలియజేయాలని ,సూర్యాపేట జిల్లాకు ధర్మబిక్షం పేరు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జయంతి వేడుకలలో పాల్గొన్నవారు గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, బాలగోని మల్లయ్య, గంగాపురం యాదయ్య, బాలగోని నరసింహ, కూనూరు కృష్ణ, వీరమల్ల ముత్తయ్య, బత్తుల సత్తయ్య, గుండు లింగయ్య, గోపగోని మల్లయ్య, భూపతి నరసింహ, వీరమల్ల వెంకటయ్య, పల్లె మల్లేష్, ఆకిటి స్వామి, వీరమల్ల నరసింహ, వీరమల్ల శేఖర్, గోపగోని గోపాల్, గిరకల శంకరయ్య , లింగస్వామి శంకరయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ఉచిత ఆటో ప్రయాణ సదుపాయం

- గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 15:**
గ్రామం ఇంద్రపాలనగరం పార్వతి శంకర స్వామి ఎల్లమ్మ జమదగ్ని మునిరాజులు కళ్యాణమహోత్సవానికి వెళ్లే భక్తులకు వడ్లకొండలక్ష్మి మల్లేశం సహకారం తో ఏర్పాటు చేసిన ఉచిత ఆటో ప్రయాణ సౌకర్యాని ప్రారంభించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ,ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, సింగణబోయిన జంగయ్య, సింగణబోయిన గణేష్,రాస వెంకటేష్, రవ్వ నర్సింహా,గర్దాస్ కరుణాకర్, నక్క వెంకటేష్, గండు మల్లేష్, గర్దాస్ శ్రీకాంత్, గర్దాస్ మహేష్, చింటు, కొమ్మగోని సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పీఠం ఎవరిది?

## కరీంనగర్‌లో రసవత్తరంగా మారిన రాజకీయం

- కరీంనగర్ కార్పొరేషన్‌లో రసవత్తరంగా మారిన మేయర్ ఎన్నిక
- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఐదుగురు స్వతంత్ర, ఇతర పార్టీల కార్పొరేటర్లు
- కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన ఎంఐఎం, మరో స్వతంత్ర కార్పొరేటర్
- అతిపెద్ద పార్టీగా బీజేపీ.. మేయర్ పీఠానికి అవసరమైన బలానికి దూరం
- మంత్రుల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కొత్త కార్పొరేటర్లు




**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 15:**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పలువురు స్వతంత్ర, ఇతర పార్టీల కార్పొరేటర్లు కాంగ్రెస్‌కు మద్దతు పలకడంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు సాయిజ్యోతి, శ్యామలతో పాటు, స్వతంత్రులుగా గెలిచిన కొమరయ్య, నందిని ఉదయ్, మల్లేశం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొత్తంగా ఐదుగురు కార్పొరేటర్లు హస్తం గూటికి చేరారు. హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఇదే సమయంలో, ఎంఐఎంకు చెందిన ముగ్గురు కార్పొరేటర్లతో పాటు, మరో స్వతంత్ర అభ్యర్థి మాజీద్ హుస్సేన్ కూడా కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. "కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తాము బలంగా నమ్ముతున్నామని, అభివృద్ధిని ఆకాంక్షించే కాంగ్రెస్‌లో చేరామని" పార్టీలో చేరిన కార్పొరేటర్లు తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. ఫలితాల ప్రకారం బీజేపీ 30 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 సీట్లు సాధించాయి. మిగిలిన సీట్లు ఇండిపెండెంట్లు, ఎఐఎఫ్‌బీ వంటి చిన్న పార్టీలు గెలుచుకున్నాయి. మొత్తం కార్పొరేషన్ బలం 69 (66 ఎన్నికైన సభ్యులు + 3 ఎక్స్‌అఫీషియో సభ్యులు). మేయర్ పదవికి అవసరమైన మెజారిటీ మార్క్ 35. తాజా పరిణామాలతో కాంగ్రెస్ బలం పెరిగింది. అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ బీజేపీకి మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలం లేదు. దీంతో మేయర్ పీఠం కోసం పోరు హోరాహోరీగా మారింది. మిగిలిన స్వతంత్రులు, ఇతర పార్టీల మద్దతుతో ఎవరు అధికారాన్ని చేజిక్కించుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## మహాశివరాత్రి పర్వదినాన కీసర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

### పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం రోడ్ నెట్ వర్క్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపిన మంత్రి





**కీసర గుట్ట వెలుతురు ఫిబ్రవరి 15:**
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరగుట్ట రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రితో పాటు సోమవారం నాడు బాధ్యతలు చేపట్టే నల్లగొండ నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు,పలువురు నాయకులు కీసర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కీసర రామలింగేశ్వర స్వామి పుణ్య క్షేత్రాన్ని వేలాది మంది భక్తులు దర్శించుకుంటారని,అంతటి ప్రాశస్త్యం కలిగిన పురాతన ఆలయం అని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని అన్ని పుణ్య క్షేత్రాలకు వెళ్ళేందుకు రోడ్డు మార్గాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో హ్యామ్ మోడల్ లో రానున్న రోజుల్లో పలు రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. దక్షిణ కాశిగా పేరొందిన రాజన్న సిరిసిల్ల వేములవాడ కు రోడ్ నెట్వర్క్ అభివృద్ధితో పాటు.. హైదరాబాద్ నుండి శ్రీశైలం మల్లన్నను దర్శించుకోవడానికి ఘాట్ మార్గాన వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఎలివేటెడ్ కారిడార్ నిర్మచబోతున్నట్లు వెల్లడించారు. ఆ పరమ శివుని కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మంత్రి ప్రత్యేకంగా ప్రార్ధించినట్లు తెలిపారు.

## మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రభుత్వ ప్రతినిధిగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### మహా శివరాత్రి సందర్భంగా భీమేశ్వరాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్





**వేములవాడ వెలుతురు ఫిబ్రవరి 15:**
రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా మంత్రి గా దక్షిణ కాశి వేములవాడ లో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.. వేములవాడ ప్రాముఖ్యత కలిగిన దేవాలయం.. ఆనాడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం పోరాటం చేశాం.. ఆదివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కేబినెట్ మంత్రులు శాసన సభ్యుడు చొరవ తో వేములవాడ ఆలయం అభివృద్ధి చేస్తున్నాం. వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో రాష్ట్రమంతా మంచి వర్షాల,తో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్న.. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయం ,సమ్మక్క సారలమ్మ ఆలయం పేదల దేవుడు ప్రజల విశ్వాసం తో ప్రభుత్వం ఈ ఆలయాలను అభివృద్ధి చేస్తుంది.. పేదల పట్ల ప్రభుత్వం సానుకూలత గా ఉందని చెప్పడానికి వేములవాడ సమ్మక్క సారలమ్మ ఆలయాల అభివృద్ధి వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని స్వామివారిని కోరుకుంటున్న.. ఆది శ్రీనివాస్ ,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు వేములవాడ పరమ శివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు మహా శివరాత్రి సందర్భంగా వేములవాడ లో ఉత్సవాలు జరుగుతున్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం నుండి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా సతి సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు.. వేములవాడ లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.. భీమేశ్వర ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.. వేములవాడ రాజన్న ఆలయం దక్షిణ కాశి గా పేరు గాంచింది.. లక్షలాది మంది భక్తుల విశ్వాసం ఉండేలా 150 కోట్ల రూపాయల తో 4 ఎకరాల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.. ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి మంత్రులు ఆలయ అభివృద్ధి పై పర్యవేక్షిస్తున్నారు.. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు.. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మంచి పరిపాలన అందిస్తూ పారదర్శక పాలన అందిస్తూ రాబోయే రోజుల్లో ప్రజా పాలన ప్రభుత్వం రావాలని వేడుకుంటున్న..

## చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి శ్రీ కాశీవిశ్వేశ్వర దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు





**గట్టుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 15:**
నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో వెలిసిన పురాతన శ్రీ కాశి విశ్వేశ్వర శివాలయం 2017 నూతన నిర్మాణం హైదరాబాద్ వాస్తవ్యులు పొద్దుటూరి వీరేశంగుప్త ధర్మపత్రి శైలజ గుప్తా నిర్మాణం చేయించారు. నాటి నుండి నేటి వరకు శివరాత్రి పర్వదిన పండుగ సందర్భంగా నిర్వహిస్తూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కొంగు బంగారముగా ఫిలాసలుతున్నది. ఈ సందర్భంగా చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి వారి భర్త శ్రవణ్ కుమార్ తల్లి గారలు అదేవిధంగా గట్టుప్పల మండల తాసిల్దార్ కే రాములు గట్టుప్పల మండల హెడ్ క్వార్టర్ సర్పంచ్ నామనీ జగన్నాథం పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు శివరాత్రి పర్వదిన పండుగ సందర్భంగా చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మారుమూల గ్రామంలో ఎలాంటి దేవాలయం నిర్మించడం ఎంతో గొప్ప విశేషమని నిర్మాణ దాతలను కొనియాడారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తునపాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ మాట్లాడుతూ. శివరాత్రి రోజున సాయంత్రం 11,116 దీపోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి గుడి నిర్మాణదాత పొద్దుటూరి వీరేశం గుప్త ధర్మపత్ని శైలజ గుప్త గారెలు పాల్గొని శ్రీ కాశీ విశ్వేశ్వర శివలింగానికి రుద్రాభిషేకాలు నిర్వహించి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తారు.



ఈ కార్యక్రమంలో నామాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ భీమనపల్లి రామయ్య, తేరేటుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు, తేరేటుపల్లి మాజీ సర్పంచ్ మల్గ శ్రీశైలం, కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం నామాపురం మాజీ మండల ప్రాదేశిక సభ్యులు వేమనపల్లి రాములు గ్రామ ఉపసర్పంచ్ కంచుకట్ల సుదర్శన్, మాజీఉప సర్పంచ్ సురిగి యాదయ్య, మహేశ్వరం సురేష్ , మహేశ్వరం డాక్టర్ రాపోలు ఆంజనేయులు,, మారోజు వెంకటాచారి మహాలక్ష్మి దేవాలయం ఉత్సవ చైర్మన్, చెనగోని యాదయ్య మహాలక్ష్మి దేవాల యం మాజీవైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు జాజుల యాదయ్య గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





నమస్తే,

**ఫిబ్రవరి 17న కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నిరాహార దీక్షకు మద్దతు తెలపండి.**

రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఇందిరాపార్క్ వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్షకు పూనుకుంది. దీనికి మీరు హాజరై మద్దతు తెలియజేయాలని కోరుతున్నాము.

అభివందనములతో...
యం.వి.రమణ, రాష్ట్ర అధ్యక్షులు
బెల్లంకొండ వెంకటేశ్వర్లు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

# బీఆర్ఎస్ బోల్తాకు కారణమెవరు? త్రిమూర్తుల్లో ఎవరి వైఫల్యం ఎంత!



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
పదేళ్ల అప్రతిహత విజయం.. తిరుగులేని అధికారం.. తెలంగాణ అంటేనే గులాబీ జెండా అన్న రేంజ్ నుంచి, ఇప్పుడు ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి! అసలు 'బంగారు తెలంగాణ' రథచక్రాలు ఎక్కడ ఊడాయి? ఉద్యమ కెరటం నుంచి జాతీయ రాజకీయాల కలల వరకు వెళ్లిన ప్రయాణం.. ఒక్కసారిగా పాతాళానికి ఎందుకు పడిపోయింది? ఈ పతనానికి బాధ్యులెవరు? కేసీఆర్ వ్యూహం తప్పిందా? కేటీఆర్ అతి విశ్వాసం కొంపముంచిందా? లేక హరీష్ రావును పక్కన పెట్టడం శాపమైందా? గులాబీ పార్టీలో త్రిమూర్తుల వైఫల్యమే ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఓటరు నాడిని పసిగట్టడంలో వరుసగా విఫలమవుతున్న గులాబీ దళం భవిష్యత్తుపై కార్యకర్తల్లో ఆందోళన కనిపిస్తోందని విశ్లేషిస్తున్నారు. తెలంగాణ ఇంటి పార్టీగా గుర్తింపు పొందిన బీఆర్ఎస్, సొంత గడ్డపైనే ఎందుకు పరాజయం పాలవుతోంది అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి సహజంగా గెలుపు అవకాశాలు ఉన్నప్పటికీ ఓట్ల శాతంలో భారీ వ్యత్యాసం గులాబీ పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని అంటున్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం చెక్కు చెదరకపోయినా, పార్టీకి దూరమైన వర్గాలను తిరిగి ఆకట్టుకోవడంలో బీఆర్ఎస్ అధిష్టానంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషిస్తున్నారు. తెలంగాణ అంటే కేసీఆర్ అన్నట్లు నినదించిన గులాబీ దళం మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిని తేలిగ్గా తీసుకునే ప్రయత్నాలు చేయడమే ఆశ్చర్యానికి గురిచేస్తోందని అంటున్నారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత తాము 30కి పైగా స్థానాలు గెలుచుకుంటామని ఆశిస్తే, 17 వచ్చాయని, బీజేపీకి అసలు ఒక్కస్థానం కూడా దక్కలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆయన ఇలా మాట్లాడటం చూసిన వారు మున్సిపల్ ఎన్నికల్లో అపజయాన్ని అంగీకరించేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా లేదని అంటున్నారు. మొత్తం పోటీ చేసిన స్థానాలు కాకుండా, ఆశించిన స్థానాల్లో సగం గెలుచుకోవడం గొప్పగా బీఆర్ఎస్ భావిస్తోందా? అని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి మున్సిపల్ ఎన్నికలే కాదు.. 2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయిన నుంచి నేటి వరకు ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తన ప్రభావం చూపలేకపోతోందని అంటున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సరైన రీతిలో పనిచేయకపోవడమే అన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్న భావనపైనే బీఆర్ఎస్ పార్టీ ఉండిపోయిందని అంటున్నారు. బీఆర్ఎస్ నేతలకు ఉన్న వ్యతిరేకతను ప్రజా వ్యతిరేకతగా భావిస్తూ తప్పులో కాలేస్తున్నారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిని ఆ స్థానంలో చూడటానికి బీఆర్ఎస్ అధిష్టానం ఇప్పటికీ ఇష్టపడటం లేదు. ఈ కారణంగానే ఎక్కువ నష్టపోతున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యవహారశైలి కూడా పార్టీని దెబ్బతీస్తోందని చెబుతున్నారు. ఎన్నికల అనంతరం ఫాం హౌసుకు వెళ్లిపోయిన కేసీఆర్ ఇప్పటికీ అక్కడి నుంచి బయటకు వచ్చే ప్రయత్నాలు చేయడం లేదని అంటున్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను దిశానిర్దేశం చేయాల్సిన కేసీఆర్ తన బాధ్యతలను పూర్తిగా కేటీఆర్, హరీశ్ రావుకు వదిలేసినట్లు వ్యాఖ్యానిస్తున్నారు. దీనినే అస్త్రంగా మలుచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు కేసీఆర్ ను దూరం చేయడంలో సక్సెస్ అయ్యారని అంటున్నారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్ ను బీఆర్ఎస్ అభివర్ణిస్తే, సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా జాతిపిత వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. దీనివల్ల కేసీఆర్ ను చులకన చేసే అస్త్రాలు బీఆర్ఎస్ స్వయంగా అందించిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి తనను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నా, కేసీఆర్ మౌనంగా ఉండటం, తానొస్తే చీరేస్తానంటూ హెచ్చరించి ఆ వెంటనే ఫాం హౌసుకు వెళ్లి తాళాలు వేసేసుకోవడం వల్ల కూడా బీఆర్ఎస్ శ్రేణులు ఇబ్బంది పడుతున్నాయని చెబుతున్నారు. ఇలా తండ్రికొడుకులు సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలను తిప్పికొట్టడంలో విఫలమవుతున్నారని అంటున్నారు. అదేసమయంలో సొంత ఇంటిని చక్కబెట్టుకోవడం లో కూడా బీఆర్ఎస్ తడబాటు ప్రదర్శిస్తోందని చెబుతున్నారు. ప్రధానంగా కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ కూతురు కవిత చేస్తున్న వ్యాఖ్యలు సైతం పార్టీలో కలకలం రేపుతున్నాయి. దీనివల్ల క్షేత్రస్థాయిలో ప్రజలు కూడా కేసీఆర్ ఇంటి సమస్యను చక్కదిద్దుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ఇక తమ సంగతి ఏం చూస్తారన్న భావనకు వచ్చేస్తున్నారని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్న వర్గాలు కేసీఆర్ గైర్హాజరీ వల్ల బీజేపీ వైపు మొగ్గు చూపడం కూడా నష్టం చేకూర్చుతోందని అంటున్నారు. కేసీఆర్ స్థానంలో కేటీఆర్ ను ఊహించుకునేందుకు ప్రజలు ఇంకా సిద్ధపడటం లేదని, కేటీఆర్ సైతం అందరి ఆమోదం పొందడంలో తడబడుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే సమయంలో హరీశ్ రావు సేవలకు పరిమితులు విధించడం వల్ల కూడా బీఆర్ఎస్ కు నష్టం చేస్తుందని అంటున్నారు. తాజా ఎన్నికల్లో హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లాలో చెప్పుకోదగిన ఫలితాలు సాధించిందని, కానీ ఆయనను ఇతర ప్రాంతాల్లో తిప్పే విషయంలో అధిష్టానం సరైన నిర్ణయం తీసుకోలేకపోతోందని అంటున్నారు. మొత్తానికి బీఆర్ఎస్ అధిష్టానం ఆలోచనలో మార్పు వస్తే కానీ ఎన్నికల్లో ఫలితాలు మారే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు.

# కొలంబోలో ఇవాళ మామూలుగా లేదు...

- భారత్-పాక్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన నారా లోకేశ్
- టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా విజయం
- భారత జట్టును అభినందిస్తూ మంత్రి నారా లోకేశ్ పోస్ట్
- ఇషాన్ కిషన్ బ్యాటింగ్ అద్భుతమంటూ ప్రశంస
- భారత బౌలర్లు సమష్టిగా రాణించారని కొనియాడిన లోకేశ్



**అమరావతి వెలుతురు ఫిబ్రవరి 15:**
టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసిందని కొనియాడారు. కొలంబో స్టేడియంలో మ్యాచ్ ను ప్రత్యక్షంగా వీక్షించిన అనంతరం, సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. "టీమిండియాకు ఇది గొప్ప రాత్రి. ఇషాన్ కిషన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఆటలో భయం లేదు, ఎంతో ధారాళంగా, అద్భుతంగా ఆడి ఆకట్టుకున్నాడు" అని లోకేశ్ ప్రశంసించారు. అనంతరం భారత బౌలర్ల ప్రదర్శనను ప్రత్యేకంగా అభినందించారు. "మన బౌలర్లు సమష్టిగా రాణించి, పూర్తి ఆధిపత్యంతో జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించారు. భారత జట్టును చూసి గర్వంగా ఉంది" అని తన పోస్టులో పేర్కొన్నారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు కూడా లోకేశ్ స్పందిస్తూ, ఈ కీలక పోరు కోసం తాను ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని, టీమిండియాకు మద్దతుగా నిలుస్తున్నానని తెలిపారు. భారత జట్టు దేశం గర్వపడేలా చేయాలని ఆకాంక్షించారు. ఆయన ఆకాంక్షించినట్టే టీమిండియా పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది.

# నల్లగొండ జిల్లాలో కొమటిరెడ్డి బ్రదర్స్ హవా, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ చారిత్రాత్మక విజయం

- చండూర్, చౌటుప్పల్, నల్గొండలో కాంగ్రెస్ ఘన విజయం సంక్షేమ పాలనకు ప్రజల నిరాజనం
- ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ విజయానికి అసలైన శక్తి
- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
నల్గొండ జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసుకోవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూర్, చౌటుప్పల్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో పాటు, నల్గొండ పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజలు భారీ మెజారిటీతో గెలుపు అందించడం కొమటిరెడ్డి నాయకత్వంపై ప్రజల అచంచల విశ్వాసాన్ని స్పష్టంగా చూపించిందని ఆమె తెలిపారు.

## కొమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వానికి ప్రజల ఘన నిరాజనం

ఈ సందర్భంగా డా. రేఖ బోయలపల్లి మాట్లాడుతూ, "నల్గొండ పట్టణం మరియు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ ఘన విజయం వెనుక గౌరవ మంత్రి శ్రీ కొమటిరెడ్డి వెంకటరెడ్డి గారి మాస్ మరియు డైనమిక్ నాయకత్వం ప్రధాన కారణం. ప్రజలతో ఆయనకు ఉన్న ఆత్మీయ అనుబంధం, సేవా తత్వం ప్రజల గుండెల్లో ఆయనకు అచంచల స్థానం కల్పించింది," అని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సంవత్సరాలుగా ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రజల సమస్యలపై ఆయన చూపుతున్న చిత్తశుద్ధి కాంగ్రెస్ విజయానికి బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి సేవలు కాంగ్రెస్ విజయానికి బలం

ఎమ్మెల్యే శ్రీ కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు సుశీల ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజలలో విశేష ప్రభావాన్ని చూపించాయని తెలిపారు. "విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు ఆర్థిక మద్దతు, ఆరోగ్య శిబిరాలు, యువతకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు ప్రజలలో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసాన్ని మరింత బలపరిచాయి," అని ఆమె పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రజల పూర్తి మద్దతు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పును తీసుకువచ్చాయని తెలిపారు. "ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ₹500 గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఫైన్ రైస్ పంపిణీ, ఆరోగ్యశ్రీ విస్తరణ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో విశ్వాసాన్ని పెంచాయి. ఈ సంక్షేమ పాలనకే ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారు," అని అన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై ప్రజల అచంచల విశ్వాసం

ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి ప్రజా కేంద్రిత పాలన తెలంగాణలో విశ్వాసానికి కొత్త నిర్వచనాన్ని ఇచ్చిందని తెలిపారు. "రేవంత్ మార్క్ పాలన ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకువచ్చింది. సంక్షేమం, అభివృద్ధి, పారదర్శకతతో ప్రభుత్వం ముందుకు సాగుతుండటంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించారు," అని పేర్కొన్నారు.



## కాంగ్రెస్ విజయానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

ఈ సందర్భంగా ఈ విజయానికి కారణమైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, పీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారికి, రాష్ట్ర ఇన్‌చార్జ్ శ్రీ అలోక్ గారికి, మంత్రి శ్రీ కొమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి, ఎమ్మెల్యే శ్రీ కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి, జిల్లా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మరియు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన నల్గొండ జిల్లా ప్రజలకు డా. రేఖ బోయలపల్లి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
"ఈ విజయం సంక్షేమానికి ప్రజలు ఇచ్చిన గౌరవం.
ఈ విజయం సేవా నాయకత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతు.
ఈ విజయం కాంగ్రెస్ పార్టీపై ప్రజల అచంచల విశ్వాసానికి నిదర్శనం."



**డా. రేఖ బోయలపల్లి**
ఉపాధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్

# ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 1 చిన్న స్కాం కాదు !?

**అమరావతి వెలుతురు ఫిబ్రవరి 15:**
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన 2018 గ్రూప్-1 నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీసుకున్న తాజా నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో నిరుద్యోగుల ఆశలతో ఆడుకున్న చీకటి అధ్యాయంగా 2018 గ్రూప్-1 నియామక ప్రక్రియ మిగిలిపోయింది. టీడీపీ హయాంలో సాఫీగా జరిగిన ప్రక్రియ జగన్ అధికారంలోకి వచ్చాక అక్రమాలకు కేంద్రంగా మారింది. రాజకీయ ప్రయోజనాల కోసం, అవినీతి కోసం కంపు చేసి పెట్టారనే ఆరోపణలు ఇప్పుడు వాస్తవ రూపం దాల్చుతున్నాయి.

## పోస్టుల అమ్మకం మార్కుల తారుమారు ఆరోపణలు

అడ్డగోలుగా రీ-వాల్యుయేషన్ చేయించడం, రూల్స్ మార్చడం, చివరికి హాయ్ లాండ్ వంటి ప్రైవేట్ ప్రదేశాలలో సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయించడం వంటి విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఈ అరాచకాలను తీవ్రంగా పరిగణించిన హైకోర్టు, తాజాగా ఏడీజీ స్థాయి అధికారితో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో ఈ సిట్ ఏర్పాటయింది. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే అప్పటికే సాఫీగా సాగుతున్న ఎంపిక ప్రక్రియలో వేలు పెట్టి అర్హులైన వారికి అన్యాయం చేశారన్న అనుమానాలు ఉన్నాయి.

## ఎన్నో అరాచకాలు వెలుగులోకి

అభ్యర్థులకు డిజిటల్ మూల్యాంకనంలో ఒకలా, మాన్యువల్ మూల్యాంకనంలో మరోలా మార్కులు రావడం వెనుక భారీ కుట్ర దాగి ఉందని హైకోర్టు స్వయంగా అనుమానం వ్యక్తం చేసింది. ఈ ప్రక్రియలో ఒక్కో పోస్టును కోట్లకు అమ్ముకున్నారని, డెప్యూటీ కలెక్టర్ వంటి పోస్టులకు భారీగా రేట్లు ఫిక్స్ చేశారని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలకు తోడు, ఇప్పుడు సిట్ విచారణ ఈ దిశగా లోతుగా దర్యాప్తు చేయనుంది. బాధ్యులైన అధికారుల ప్రమేయంపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని కోర్టు ఆదేశించడం ఈ కేసు తీవ్రతను తెలియజేస్తోంది.

## సిట్ వేగం నిరుద్యోగుల ఆశ

హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం సిట్ అధిపతిగా సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌ను నియమించింది. అయితే, ఈ విచారణలో కాలయాపన జరిగితే ఇప్పటికే తీవ్ర అన్యాయానికి గురైన నిరుద్యోగులకు శాశ్వత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. మార్చి 16లోగా నివేదిక సమర్పించాలని కోర్టు గడువు విధించింది. సిట్ అత్యంత వేగంగా అడుగులు వేసి.. ప్రైవేట్ ఏజెన్సీల ప్రమేయం, బార్‌కోడ్‌ల తారుమారు, కీలకమైన ఓఎంఆర్ షీట్ల స్థితిగతులపై స్పష్టత రావాలి. ఈ కుట్ర వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరైనా సరే, వారిని చట్టం ముందు నిలబెట్టినప్పుడే రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ గౌరవం నిలబడుతుంది.

## న్యాయం గెలవాలి!

ప్రస్తుతం విధుల్లో ఉన్న 111 మంది ఎంపికైన అభ్యర్థులను నాన్-ఫోకల్ పోస్టులకు మార్చాలని కోర్టు ఆదేశించడం ద్వారా విచారణపై ఎలాంటి ప్రభావం పడకుండా జాగ్రత్త పడింది. ఇది కేవలం ఒక పరీక్షకు సంబంధించిన వివాదం మాత్రమే కాదు, వేలాది మంది కష్టపడి చదువుకునే నిరుద్యోగుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం. అరాచక పాలనలో జరిగిన అక్రమాలను వెలికితీసి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా సిట్ తన నివేదికను పారదర్శకంగా సమర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో సామాన్యులకు వ్యవస్థల మీద నమ్మకం సడలిపోయే ప్రమాదం ఉంది.

# సోషల్ మీడియా పార్టీలు వైసీపీ, బీఆర్ఎస్ !

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
బీఆర్ఎస్, వైసీపీ ప్రధాన సమస్య సోషల్ మీడియానే. ఆ పార్టీలు రెండూ తమ సమయాన్ని,పెట్టుబడిని పూర్తిగా సోషల్ మీడియా మీదనే పెడుతున్నాయి. అక్కడ తప్పుడు ప్రచారాలు చేయడం, ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడం చేస్తే ప్రజల్లో మార్పు వస్తుందని.. వారు తామే చెప్పే అబద్ధాలను నమ్మేస్తారని అనుకుంటున్నారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే రెండు పార్టీలకు ఒక్కో పేపర్, టీవీ చానళ్లు ఉన్నాయి. అలాగేడ కోట్లకు కోట్లు ఖర్చుకు వెనుకాడకుండా సోషల్ మీడియా టీముల్ని మెయిన్టెయిన్ చేస్తున్నాయి.ఇదే తమ గొప్ప బలం అనుకుంటున్నారు. అందుకే గ్రౌండ్ లో లెవల్లో ప్రజలతో కలిసి పని చేయడానికి మాత్రం ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా రెండు పార్టీలు రాను రాను కుంచించుకుపోతున్నాయి.

## మీడియా, సోషల్ మీడియాలతో ఓ మాయా ప్రపంచంలో రెండు పార్టీలు

ప్రస్తుత రాజకీయాల్లో సోషల్ మీడియా పాత్ర కీలకమే అయినప్పటికీ, కేవలం దానిపైనే ఆధారపడటం అటు బీఆర్ఎస్, ఇటు వైసీపీలకు ప్రతికూలంగా మారుతోంది. ఈ రెండు పార్టీలు తమ సమయాన్ని, వనరులను విపరీతంగా డిజిటల్ ప్రచారంపైనే వెచ్చిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావడం కంటే, ఆన్‌లైన్ వేదికల్లో ప్రత్యర్థులపై విమర్శలు చేయడం, తమకు అనుకూలమైన కథనాలను సృష్టించుకోవడం ద్వారా అధికారాన్ని తిరిగి పొందవచ్చనే భ్రమలో ఇవి ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ పార్టీలకు సొంతంగా పత్రికలు, టీవీ ఛానళ్లు ఉన్నప్పటికీ, వీటి ప్రధాన దృష్టి ఇప్పుడు సోషల్ మీడియా టీములపైనే ఉంది. కోట్లాది రూపాయల ఖర్చుతో నడుస్తున్న ఈ వ్యవస్థలు ఒక మాయా ప్రపంచాన్ని సృష్టించి, అదే నిజమని పార్టీ అగ్రనాయకత్వాన్ని నమ్మిస్తున్నాయి.

## క్షేత్ర స్థాయిలో ప్రజా పోరాటాలు అనే మాటే లేదు !

ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడం, అబద్ధాలను ప్రచారం చేయడం ద్వారా ప్రజల మనసు మార్చవచ్చని భావించడం వీరి అతిపెద్ద పొరపాటు. ఓటరు నాడి కేవలం స్క్రీన్‌ల మీద కాకుండా, క్షేత్రస్థాయి అనుభవాలపై ఆధారపడి ఉంటుందనే సత్యాన్ని ఇవి విస్మరిస్తున్నాయి. రాజకీయాల్లో మనుగడ సాగించాలంటే ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమించాలి. కానీ, బీఆర్ఎస్ , వైసీపీలు కేవలం స్టేట్‌మెంట్లకే పరిమితమవుతున్నాయి. కనీసం బీఆర్ఎస్ అసెంబ్లీ వేదికగా తన గళాన్ని వినిపిస్తున్నా, వైసీపీ ఆ అవకాశాన్ని కూడా వదులుకోవడం గమనార్హం. రోడ్ల మీదకు వచ్చి ప్రజల కష్టాల్లో పాలుపంచుకోకుండా, కేవలం ఏసీ రూముల్లో కూర్చుని సోషల్ మీడియాలో హైప్ క్రియేట్ చేయడం వల్ల పార్టీ గ్రాఫ్ పెరగకపోగా, ఉన్న పట్టు కూడా సడలిపోయే ప్రమాదం ఉంది.

## వర్చువల్ ప్రపంచంలో బతికేస్తున్న అగ్రనేతలు

సోషల్ మీడియాలో వచ్చే లైకులు, షేర్లు , రీట్వీట్లు ఎప్పటికీ ఓట్లుగా మారవు. ప్రజల మధ్య ఉండి వారి కష్టనష్టాలను తెలుసుకున్నప్పుడే నాయకులపై విశ్వసనీయత పెరుగుతుంది. ఈ రెండు పార్టీల అగ్రనేతలు తమ చుట్టూ ఉన్న డిజిటల్ వలయాన్ని ఛేదించుకుని వాస్తవ ప్రపంచంలోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నాయకుడు తమ మధ్య ఉండాలని కోరుకుంటారు కానీ, యూట్యూబ్ థంబ్‌నైల్స్‌లో కాదు. ఈ పార్టీలు తమ వ్యూహాలను మార్చుకోకపోతే, సోషల్ మీడియాలో సృష్టించుకున్న ఆ మాయా లోకంలోనే మిగిలిపోయే పరిస్థితి వస్తుంది. రాజకీయ అధికారం అనేది ప్రజల గుండెల్లో ఉండాలి కానీ కేవలం డేటా సర్వర్లలో కాదు. ప్రత్యర్థులపై విమర్శలు చేయడం పక్కన పెట్టి, నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తూ, ప్రజలతో మమేకమైనప్పుడే ఈ పార్టీలకు పూర్వవైభవం వచ్చే అవకాశం ఉంటుంది.